RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 22 మార్చ్ 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:246

## చర్చలు, దౌత్యమార్గాల్లోనే సంక్షోభాలను పరిష్కరించుకోవాలి

### ఇరాన్ అధ్యక్షుడికి సూచించిన చర్యలను ప్రధాని మోదీ



న్యూ డిల్లీ మార్చ్ 21 పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ తో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా రంజాన్ పర్షియన్ నూతన సంవత్స నౌరుజ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు, ప్రపంచ సరఫరా గొలుసుకు ఆటంకం కలిగించే కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ప్రధాని ఖండించారు.నౌకాయానం స్వేచ్ఛగా కొనసాగాలని, నౌకామార్గాలు తెరచి ఉంచడం, వాటిని సురక్షితంగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇరాన్‌లోని భారతీయుల రక్షణకు ఆ దేశం తీసుకుంటున్న చర్యలను ప్రధాని మోదీ ప్రశంసించారు. యుద్ధం మొదలైన తర్వాత ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడటం ఇది రెండోసారి అని చెప్పారు. మార్చి 12న ఓసారి ఫోన్‌లో సంభాషించిన ప్రధాని.. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంపై ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యమార్గాల్లోనే సంక్షోభాలను పరిష్కరించుకోవాలని ఇరాన్ అధ్యక్షుడికి సూచించారు.అనంతరం సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, ఖతార్, కువైట్, జోర్డాన్, మలేసియా, ఫ్రాన్స్ దేశాల అధినేతలతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో తాజా పరిస్థితులపై వారితో చర్చించారు.

## నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి – మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు



వార్తా 2 లో

## భద్రాచల శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



వార్తా 2 లో

## ఇరాన్ చమురుపై ఆంక్షలు ఎత్తివేసిన అమెరికా

### తమ వద్ద అదనపు ముడి చమురు లేదు

### చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే అమెరికా ఇలాంటి ప్రకటన: ఇరాన్



న్యూ డిల్లీ మార్చ్ 21 ;ఇంధన సరఫరాపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్టు అమెరికా ప్రకటించింది. ఇరాన్ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్ లోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించడానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

అదనపు ముడి చమురులేదు :

ఇరాన్ స్పందన అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందిస్తూ ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈమేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.



ప్రజాబలం

22 మార్చ్ 2026 ఆదివారం

# తెలుగు రాష్ట్రాల మధ్య ఫిలిం అవార్డ్స్

ఉగాది నాడు... తెలంగాణ చిత్ర పరిశ్రమ అవార్డుల వేడుక 'గద్దర్ అవార్డ్స్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సీఎం, డిప్యూటీ సీఎం సమక్షంలో జరిగిన ఈ వేడుకకు చిత్ర పరిశ్రమకు చెందిన అతిరథులంతా వచ్చారు. 2025 సంవత్సరం ఉత్తమ చిత్రాలు, నటుల అవార్డులతో పాటు మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డ్ ప్రదానం చేశారు.ఈ అవార్డుల ప్రదానోత్సంలో చిరంజీవి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. సందర్భమో.. అసందర్భమో తెలీదంటూనే ఆయన చేసిన వ్యాఖ్యలు కాస్త కాక రేపాయి.
" తెలంగాణలో చిత్ర పరిశ్రమను బాగా గుర్తిస్తున్నారు.. పక్క రాష్ట్రమైనటువంటి మరో తెలుగురాష్ట్రం కళాకారుల పట్ల, సినిమాల పట్ల వారిని ఉత్సాహ పరిచే విధానంలో కొంచం వెనుకంజలో ఉందని భావిస్తున్నాను. సినిమా వాళ్లకి దగ్గరగా ఉండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారు దీనిని ఇన్స్పిరేషన్ గా తీసుకుని మరింత ప్రోత్సహిస్తే కనుక బాగుంటుంది." అంటున్నారు. దీనిపై వెంటనే రియాక్షన్ వచ్చింది. చిరంజీవి స్థాయి వ్యక్తి.. పక్క రాష్ట్రంలో అవార్డుల ఇస్తున్న వేదికపై మాట్లాడటంతో అంతా దీని గురించి మాట్లాడటం మొదలుపెట్టారు. చిరంజీవి వ్యాఖ్యలే ఏపీకి కొంచం ఇబ్బందికరంగా మారితే.. మరో నటుడు ఆర్.నారాయణమూర్తి "చంద్రబాబు గారూ..తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఉనికిని గుర్తించండి.. మీరు కూడా నంది అవార్డులు ఇవ్వండి" అంటూ ఆవేశంగా మాట్లాడారు. ఇద్దరు ముఖ్యమైన నేతలు ఓ రాష్ట్రంలోని అవార్డుల వేదికపై నుంచి మరో రాష్ట్రం గురించి మాట్లాడటం ఆంధ్రప్రదేశ్‌ను ఇరుకున పెట్టినట్లైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కొంచం ప్రో యాక్టివ్‌గానే ఉండే వ్యక్తి. ఆయనకు సినిమా వాళ్లతో ఉన్న సన్నిహిత సంబంధాలు కూడా అందరికీ తెలిసిందే. ఇప్పుడు చిరంజీవి బహిరంగంగా ఇలాంటి కామెంట్ చేయడంతో ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రిత్వశాఖ స్పందిస్తుందా లేదా అన్నది చూడాలి. చంద్రబాబు నేరుగా రియాక్ట్ కాకపోయినా ఆ శాఖ నుంచి స్పందన వస్తుందేమో అని సినిమా ఇండస్ట్రీ చూస్తోంది. తెలుగు సినిమా రంగంలో స్టార్ హీరోగా ఉన్న పవన్ కల్యాణ్ ఏపీలో ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు వ్యాఖ్యలు చేసిన మెగాస్టార్‌కు ఆయన సోదరుడే. అప్పట్లో ఇండస్ట్రీ విషయంలో ఉన్న గ్యాప్‌ను సరిచేయడానికి పవన్ కల్యాణ్ కూడా ప్రయత్నాలు చేశారు. చిరంజీవి వ్యాఖ్యలపై ఎవరూ అధికారికంగా రెస్పాండ్ అవ్వకపోయినా .. తెలుగుదేశంకు అనుకూలంగా ఉండే సోషల్ మీడియా అకౌంట్లలో చిరంజీవి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం అవుతోంది. వాళ్లు లేవనెత్తుతున్న పాయింట్లు ఏంటంటే.. ఆంధ్రప్రదేశ్‌కు చెందినటువంటి చిరంజీవి పక్క రాష్ట్రం అంటూ కామెంట్లు చేయడం ఏంటి.. ఆయన ఆంధ్రా వ్యక్తి కాదా అన్న ప్రశ్న వస్తోంది. ఒక రాష్ట్రానికి చెందిన అవార్డుల కార్యక్రమంలో వేరే రాష్ట్రాన్ని బహిరంగంగా అదే వేదికపై పాయింట్ అవుట్ చేయడం సభా మర్యాదేనా..?

చిరంజీవి కేవలం నటుడే కాదు. ఆయనకు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కూడా ఉన్నాయి. ఏపీ ఇండస్ట్రీ అభివృద్ధికి చిరంజీవి ఏమైనా కృషి చేశారా.. లేదా తన ఫౌండేషన్ ద్వారా ఏమైనా కార్యక్రమాలు చేశారా అని ప్రశ్నిస్తున్నారు.

వైజాగ్‌లో స్టూడియో ఏర్పాటు చేయడం తన డ్రీమ్ అని చిరంజీవి ప్రకటించారు. మరి దానికోసం ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా..? ఆయనకు ఏపీ ప్రభుత్వం ఏమైనా సహకరించడం లేదా..?తెలుగు సినిమా ఇండస్ట్రీ అంటే అది హైదరాబాద్ కే సంబంధించినదిగా ఇండస్ట్రీ పెద్దలు వ్యవహరిస్తున్నారు. వాళ్లు ఆంధ్రాలో కనీసం సినిమా కార్యక్రమమైనా చేస్తున్నారా అని నిలదీశారు. కిందటి ప్రభుత్వం లాగా ఏపీలో సినిమా టికెట్ల రేట్లు పెంపు విషయంలో ఎలాంటి అభ్యంతరాలు పెట్టలేదు. ఇండస్ట్రీ నుంచి అడిగిన వెంటనే అన్ని సినిమాలకు రేట్లు పెంచతూ జీవోలు వచ్చాయి. తెలంగాణలో కొన్ని సినిమాలకు టికెట్లు రేట్లు పెంచకుండా ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా సరే తెలంగాణతో సమానంగా ఇండస్ట్రీకి మేలు చేయడంలో ఏపీ వెనుకబడిందని చిరంజీవి వ్యాఖ్యానించడాన్ని వాళ్లు తప్పు పడుతున్నారు. సినిమా ఇండస్ట్రీ వాళ్లపై ఆగ్రహానికి మరో కారణం.. ఏపీలో టీడీపీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావొస్తున్నా ఇండస్ట్రీ నుంచి అధికారికంగా ఎవరూ ఇంతవరకూ సీఎం ను కలవలేదు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఓసారి మీటింగ్‌కు ప్రయత్నించారు. అప్పట్లో కొంతమంది పవన్‌కల్యాణ్‌ను కలిశారు. ఆ తర్వాత సీఎంతో మీటింగ్‌కు కిందటేడాది జూన్‌లో ప్రయత్నాలు జరిగాయి. అయితే హైదరాబాద్‌లో వీరిని కలిసేవిధంగా ఓ ఆదివారం చంద్రబాబు టైమ్ ఇచ్చారు. కానీ కొంతమంది షూటింగ్‌లు ఉన్నాయని రాలేకపోవడంతో ఆ మీటింగ్ జరగలేదు. ఈ విషయాన్ని తెలంగాణ ఈఆఅ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు స్వయంగా చెప్పారు. ఇప్పుడు టీడీపీ అనుకూల సోషల్ మీడియా ఆ వీడియోలను వైరల్ చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2016 లో మూడేళ్లకు నంది అవార్డులు ప్రకటించారు. అయితే ఈ అవార్డుల ఎంపికపై విమర్శలు చెలరేగాయి. అవార్డుల ఎంపిక సక్రమంగా లేదంటూ అప్పటి వైఎస్సార్సీపీ నేత, నటుడు పోసాని కృష్ణమురళి వంటి వారు బహిరంగంగా వ్యాఖ్యలు చేశారు. అవార్డుల ప్రకటన అయితే జరిగింది కానీ.. వాటిని నేరుగా నటులకు అందజేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో సాధారణంగా ప్రతీ ఏడాది ఉగాది నాడు నంది అవార్డులను ప్రదానం జరుగుతుంది. ఒకవేళ ఓ సంవత్సరం ఇవ్వకపోయినా రెండు–మూ?దేళ్లకు ఓసారి అయినా ఇచ్చేవాళ్లు.. కానీ ఇంతవరకూ ఏపీ విభజన తర్వాత ఒక్కసారి కూడా నంది అవార్డుల ప్రదానోత్సవం జరగలేదు. కారణాలు ఏవైనా కానీ.. ఏపీలో కార్యక్రమం జరగకపోవడం ఓ లోటే. ఈ గ్యాప్‌ను సరిదిద్దడానికి ప్రయత్నాలు జరగాలి.

# తమ శత్రుదేశాలకు సహకరించే దేశాల్లోని పర్యాటక కేంద్రాలపై దాడులు చేస్తాం ఇరాన్ హెచ్చరిక



న్యూ డిల్లీ మార్చ్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తమ శత్రుదేశాలతోపాటు, అమెరికా, ఇజ్రాయెల్‌కు సహకరించే దేశాల్లోని పర్యాటక కేంద్రాలపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఆయా దేశాల్లోని రిక్రియేషనల్ పార్కులు, ఇతర టూరిస్ట్ డెస్టినేషన్స్ లక్ష్యంగా చేసుకుంటామని తెలిపింది. ఈ మేరకు ఇరాన్ సైనిక అధికారి జనలర్ అబోల్ఫాజి షెకార్చి హెచ్చరించారు. అంటే, ఇకపై వైమానిక దాడులే కాకుండా తీవ్రవాద దాడులకు కూడా పాల్పడుతుందా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇరాన్‌లోని నంటాజ్ అణుకేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్–అమెరికా సైన్యం దాడులకు పాల్పడింది.నంటాజ్ అణుకేంద్రంపై శనివారం ఉదయం మిస్సైళ్లతో ఇజ్రాయెల్ దాడి చేసింది. అయితే, ఈ దాడుల్లో అణుకేంద్రానికి ఎలాంటి నష్టం జరగలేదని ఇరాన్ ప్రభుత్వం తెలిపింది. ఎలాంటి లీకేజీ, రేడియేషన్ లేదని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఇరాన్‌కు నంటాజ్ అణుకేంద్రం చాలా కీలకం. ఈ అణుకేంద్రంపై ఇజ్రాయెల్ దాడి చేయడం ఇది రెండోసారి. యుద్ధం ప్రారంభమైన తొలి వారంలోనే ఈ కేంద్రంపై దాడి జరిగింది. అప్పుడు సమీపంలోని కొన్ని బిల్డింగులు ధ్వంసమయ్యాయి. అయితే, అప్పుడు కూడా ఎలాంటి రేడియోధార్మికత విడుదల కావడం లేదని ఇరాన్ సహా ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఈ అణుకేంద్రం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు ఆగ్నేయంగా 220 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. గత ఏడాది జూన్‌లో జరిగిన వైమానిక దాడుల సందర్భంగా కూడా ఇజ్రాయెల్ ఈ కేంద్రంపై దాడికి పాల్పడింది.ఇరాన్‌పై దాడిని త్వరలోనే ముగిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఈ దాడి జరగడం విశేషం. ఇరాన్ యుద్ధం ప్రారంభమై నాలుగు వారాలకు చేరింది. ఇరాన్‌పై దాడి చేసేందుకు ట్రంప్ దాదాపు 3,000 మంది మెరైన్ సైనికుల్ని మోహరిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఇరాన్.. గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తోంది.

# మీరాలం ఈద్గా వద్ద చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసిన పోలీస్ కమిషనర్ విసి సజ్జనర్

హైదరాబాద్ మార్చ్ 21 :రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని మీరాలం ఈద్గా వద్ద శనివారం ముస్లింలు భారీ ఎత్తున్న ప్రార్థనలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగర పోలీస్ కమిషనర్ విసి సజ్జనర్ భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ప్రార్థనల అనంతరం ఆయన చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో, ప్రశాంతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ మాసమంతా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగియడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల షాపింగ్ అవసరాలకు, ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశామని, అందరి సహకారంతో వేడుకలు విజయవంతంగా జరిగాయని తెలిపారు. పండుగ ఏర్పాట్లలో సహకరించిన మత పెద్దలకు, ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ సిపి సౌత్‌రేంజ్ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సిపి ట్రాఫిక్ డి.జోయల్ డెవిస్, జాయింట్ సిపి నార్త్ రేంజ్ ఎన్. స్వేతా, సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ డిసిపి ఆర్.వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ డిసిపి ఎస్. శ్రీనివాస్, ట్రాఫిక్ డిసిపి అవినాశ్ కుమార్, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





ఈనెల 22 ఆదివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో పర్యటించనున్నారు. నంగునూరు మండలం నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో గత మూడు రోజులుగా రైతు మహోత్సవాలు జరుగుతున్నాయి. రైతు మహోత్సవాలకు వివిధ జిల్లాల నుండి భారీగా రైతులు తరలివస్తున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన 150 స్టాల్ లలో వ్యవసాయ యాంత్రీకరణ, ఆయిల్ ఫామ్ తోటల పెంపకంలో మెలుకువలు ,వ్యవసాయం తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యానవన, పాడి పరిశ్రమ, మత్స్య రంగాల ద్వారా అధిక దిగుబడి సాధించడానికి శాస్త్రవేత్తల ద్వారా మెలుకువలు నేర్చుకోవడంతో ఆధునిక వ్యవసాయాన్ని అవగాహన చేసుకుంటున్నారు.రేపు 22 మార్చ్ ఆదివారం సాయంత్రం 4 గంటలకు నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం జరగనుంది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం పై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ,పోలీస్ కమిషనర్ ,అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించి పైలాన్ ఆవిష్కరిస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శిస్తారు.తెలంగాణ లో మొట్టమొదటి ఆయిల్ రిఫైనరీ కి శంకుస్థాపన చేస్తారు. సభ కి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రులు సూచనలు చేశారు. హెలిపాడ్ , సభ వేదిక , భద్రత, తాగు నీరు , ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్ ,విద్యుత్ ,సౌండ్ సిస్టమ్, ఫైర్,అంబులెన్స్ తదితర వాటిపై అధికారులకు సూచనలు చేశారు.

# భద్రాచల శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో, పూజారులు, అధికారులు.

ఇప్పటి వరకు పూర్తయిన భూసేకరణ అనుగుణంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించిన సీఎం

ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా పూర్తిగా ఆగమశాస్త్రానుసారం అభివృద్ధి పనులు నిర్వహించాలని సూచించిన సీఎం

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా ప్రణాళికలుండాలని తెలిపిన ముఖ్యమంత్రి

వచ్చే గోదావరి పుష్కరాల నాటికి చేయగలిగిన పనులను ముందుగా గుర్తించి అంచనాలతో తొలి దశ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించిన సీఎం

గోదావరి పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఆలయ సమీపంలోని ఘాట్స్ నిర్మాణం, అభివృద్ధి ఉండాలన్న సీఎం

2027 మార్చి 31 నాటికి తొలిదశ అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు లక్ష్యంగా పనిచేయాలని సూచించిన సీఎం

పుష్కరాలు ముగిసిన అనంతరం మిగతా పనులు పూర్తి చేసేందుకు ఇప్పుడే ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించిన సీఎం

# వైయస్ విజయమ్మ పత్రికలకు ప్రకటన విడుదల చేయడం జగన్ ను దెబ్బతీసేందుకే...

**వైయస్ జగన్ ను జైలుకు పంపేందుకు వెనుకాడని షర్మిలమ్మ, సునీతమ్మ లు చెల్లెలు పదానికే కళంకం.**

**విమలమ్మకు వాటా ఇవ్వని మీరు... షర్మిలమ్మకు వాటా అడగడం ఏమిటి విజయమ్మ తల్లీ.**

**వైయస్ అవినాష్ పై బీటెక్ వ్యాఖ్యలు సిగ్గుచేటు.**

**కూటమి పద్మవ్యూహంలో ఇరుక్కోవడానికి జగన్ అభిమన్యుడు కాదు అర్జునుడు.**

**తీవ్ర స్థాయిలో విలుచుకుపడ్డ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యనీ వెంకటసుబ్బారెడ్డి.**

కడప వైయస్ జగన్ తల్లిగా, జగన్ తో మాట్లాడే చనువు, బాధ్యత ఉన్నప్పటికీ మాట్లాడకుండా వైయస్ విజయమ్మ కుమారుడి ని దెబ్బతీసేందుకు ... కుమార్తె షర్మిలమ్మ ను రక్షించడంలో భాగంగా రాష్ట్ర ప్రజలను నమ్మించేందుకు విజయమ్మ స్టేట్ మెంట్ కు నోటరీ చేయించి విడుదల చేయడం తల్లిగా మీకు ఇది తగునా? ఇది జగన్ ను దెబ్బ తీసే కుట్ర కాదా ? అని వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యనీ వెంకటసుబ్బారెడ్డి తీవ్ర ఆవేదన, ఆందోళన వ్యక్తపరిచారు. కడప నగరంలోని వైఎస్ఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం రెడ్యనీ విలేకరులతో మాట్లాడుతూ కోట్లాదిమంది మాలాంటి అభిమానులు అభిమానించే, ఆరాధించే మా అందరి అభిమాన నేత వైయస్ జగన్ ను శత్రువు కంటే మిన్నగా విమర్శించడం ఏమిటని? ఆయన నిలదీశారు. సరస్వతి పవర్ ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని షేర్లు అటాచ్మెంట్ లో ఉంది కాబట్టి షేర్ల బదలాయింపు జరగదని తెలిసీ షర్మిలమ్మ చట్ట విరుద్ధంగా, మోసపూరితంగా ఆ షేర్లను బదిలీ చేయించుకున్నారన్నారు. అలా చేస్తే వైయస్ జగన్ బెయిల్ రద్దయి జగన్ జైలుకు పోవాలనే దుష్ట బుద్ధితో చంద్రబాబుతో కుమ్మక్కై షర్మిలమ్మ ఇలా ప్రవర్తించారని ఇలాంటి చెల్లెలు చెల్లెలు పదానికే కళంకం కాదా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. వైయస్ జగన్, వైయస్ భారతమ్మలను వివేకా కేసులో ముద్దాయిలుగా చేర్చాలని కుట్రపన్ని కూటమినేతలతో లాలూచీపడి సుప్రీంకోర్టులో సునీతమ్మ కేసు వేసిందని ఇలాంటి చెల్లెలు చెల్లెలు పదానికే కళంకం కాదా? అని ఆయన నిలదీశారు . చరిత్రలో షర్మిలమ్మ, సునీతమ్మ లాంటి చెల్లెలు పగవానికి కూడా ఉండకూడదని తెలుగింటి ఆడపడుచులంతా ముక్తకంఠంతో భావిస్తున్నారని,అన్న క్షేమాన్ని కోరాల్సిన చెల్లెళ్ళు అన్న పతనాన్ని కోరడం అందునా చంద్రబాబు డైరెక్షన్లో నడవడం పై ఆయన మండిపడ్డారు. దివంగత ముఖ్యమంత్రి డా॥వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఉన్న ఏకైక చెల్లెలు విమలమ్మకు మీరు వాటా పంచి ఇచ్చారా? మీరు ఆడపడుచు విమలమ్మకు వాటా పంచనప్పుడు షర్మిలమ్మకు వాటా ను జగన్ తో ఎలా అడుగుతారు?విజయమ్మ తల్లీ దీనిపై రాష్ట్ర ప్రజలకు జవాబు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ పై పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన నిశితంగా విమర్శించారు. వివేక హత్య జరిగిన విషయం వివేక బావమరిది నర్రెడ్డి శివప్రకాశ్ రెడ్డి చెప్పే వరకు వైయస్ అవినాష్ కు తెలియనే తెలియదు అన్నారు.వివేక హత్యపై వైయస్ అవినాష్ పైనే చెప్పాలని సునీతమ్మ, నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి లు వివేకా పిఏ మూలి వెంకట కృష్ణారెడ్డి పై ఎందుకు ఒత్తిడి చేశారు?అవినాష్ ను ముద్దాయిని చేయకపోతే మీరు జైలుకు వెళతారని మూలి వెంకటకృష్ణారెడ్డి వద్ద నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి తో సునీతమ్మ ఎందుకు చెప్పారన్నారు.అలాగే... వివేక హత్య వద్ద ఉన్న లెటర్ ను పక్కన పెట్టమని మూలి కృష్ణారెడ్డి పై నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎందుకు ఒత్తిడి చేశానన్నారు. పై విషయాలపై దమ్ముంటే బీటెక్ రవి సమాధానం చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. వైఎస్ జగన్ పై కూటమి ప్రభుత్వంతోపాటు దానికి బద్ధ వ్యతిరేకమైన కాంగ్రెస్ పార్టీ , సునీతమ్మ,షర్మిలమ్మ,విజయమ్మ అందరూ మూకుమ్మడిగా వారి స్వార్థం కోసం కుట్రపనినా ఆ పద్మవ్యూహంలో ఇరుక్కోవడానికి జగన్ అభిమన్యుడు కాదని అందరినీ ఎదిరించే సత్తా గల అర్జునుడని పేర్కొన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా చివరకు నిజం నిలకడ మీద తెలుస్తుందని,తద్వారా జగన్ ను విజయం వరించి తీరుతుందని దీనికి ఎదురేలేదని రెడ్యనీ విశధీకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కమలాపురం,చెన్నూరు మండల అధ్యక్షులు సుధ ఉత్తమ రెడ్డి, జి ఎన్ భాస్కర్ రెడ్డి,చెన్నూరు

# ఈ సీజన్‌లో చాలా మందికి వచ్చే గొంతు పొడిబారే సమస్య.. ఎందుకు వస్తుంది..



హైదరాబాద్ మార్చ్ 21 );శీతాకాలం ముగిసి ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభమైనప్పుడు, చాలా మందిలో ఒక సాధారణ సమస్య కనిపిస్తుంది. చాలా మందికి ఉదయం లేవగానే గొంతు ఎండిపోయినట్టు, గరుకుగా లేదా గొంతు బిగుసుకున్నట్టు అనిపిస్తుంది. వసంత కాలం పూలతో అందంగా ఉన్నప్పటికీ, అదే సమయంలో గాలిలో పుప్పొడి స్థాయిలు పెరుగుతాయి, వాతావరణ మార్పులు వేగంగా జరుగుతాయి. ఈ మార్పులు శ్వాసకోశ మార్గానికి చికాకును కలిగించి గొంతు అసౌకర్యానికి కారణమవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అలర్జీ సంబంధిత శ్వాస సమస్యలతో బాధపడుతున్నారు. భారతదేశంలో వసంత కాలంలో చెట్లు, గడ్డి నుంచి వచ్చే పొలెన్, ధూళి, కాలుష్యం, తేమ మార్పులన్ని కూడా గొంతు, శ్వాసనాళాలపై ప్రభావం చూపుతాయి.

కారణాలు ఇవే..

అలాగే వసంతకాలంలో గొంతు ఎండిపోయినట్టు, పొడిగా అనిపించడానికి అనేక కారణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. వసంత కాలంలో మొక్కలు పెద్ద మొత్తంలో పుప్పొడిని విడుదల చేస్తాయి. ఈ చిన్న కణాలు శ్వాసలోకి వెళ్లినప్పుడు శరీరం హిస్టమిన్స్ ను విడుదల చేస్తుంది. దీంతో ముక్కు, గొంతులో వాపు వస్తుంది. దీని వల్ల గొంతు ఎండిపోవడం, దురద, దగ్గు, గొంతు గరుకుగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. గొంతులో చికాకుకు మరో సాధారణ కారణం పోస్ట్-నాసల్ డ్రిప్. ఈ పరిస్థితిలో మ్యూకస్ గొంతు వెనుక భాగంలో చేరుతుంది. ఇది నిరంతరం గొంతులోకి జారుతుంది. దీంతో నిరంతరం చికాకు, దగ్గు, గొంతు సవరించడం, గొంతు గరగర వంటి లక్షణాలు ప్రేరేపించబడతాయి. అలాగే వసంత కాలంలో ఉష్ణోగ్రతలు మారుతుంటాయి. పొడి గాలులు, ధూళి పెరుగుతాయి. కాలుష్యం ఎక్కువ అవుతుంది. ఇవి గొంతు ఎండిపోవడానికి కారణమవుతాయి. వీటితో పాటు ఇండోర్ వాతావరణాలు కూడా ఈ సమస్యకు దోహదం చేస్తాయి. ాజ గదుల్లో తేమ తగ్గిపోవడం వల్ల గొంతు, ముక్కు ఎండిపోతాయి. ఇంట్లోని పొడి గాలి శ్వాసకోశ మార్గానికి చికాకును కలిగించి అలెర్జీలు ఉన్న వారిలో లక్షణాలు మరింత తీవ్రతరం అవుతాయి.

ఇలా చేయండి..

పొడిగొంతు సమస్యతో బాధపడే వారికి ఉపశమనం కలిగించే కొన్ని సులభమైన నివారణలను కూడా వైద్యులు సూచిస్తున్నారు. రోజంతా ఎక్కువ నీరు తాగాలి. నీరు తాగడం వల్ల గొంతు తడిగా ఉండి శ్లేష్మం పలుచన అవ్వడానికి సహాయపడుతుంది. వేడి ద్రవాలు కూడా ఉపశమనాన్ని కలిగిస్తాయి. హెర్బల్ టీ, సూప్, తేనె కలిపిన గోరువెచ్చని నీరు వంటి ద్రవాలు చికాకును తగ్గిస్తాయి. ఇవి గొంతును సాంత్వనపరుస్తాయి. అలాగే ఉప్పునీటితో గార్గిల్ చేయడం కూడా మంచి ఫలితాన్ని ఇస్తుంది. ఇలా చేయడం వల్ల గొంతులో వాపుతో పాటు చికాకు కూడా తగ్గుతుంది. వీటితో పాటు హ్యూమిడిఫైయర్ వాడడం అలవాటు చేసుకోవాలి. దీనిని వాడడం వల్ల గదిలో తేమ పెరుగుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. ఇవే కాకుండా అలర్జీ కారకాలకు గురి కావడాన్ని కూడా తగ్గించుకోవాలి. పుప్పొడి ఎక్కువగా ఉన్న రోజుల్లో కిటికీలు మూసి ఉంచుకోవాలి. బయట నుంచి వచ్చాక స్నానం చేయాలి. అవసరమైతే ఎయిర్ ప్యూరిఫైయర్ ను వాడాలి. అలాగే చికాకు కలిగించే వాటిని నివారించాలి. పొగ త్రాగడం, ఎక్కువగా కాఫీ తాగడం మానుకోవాలి.

2 వారాలకు మించితే..

అలెర్జీ లేదా సీజనల్ పొడిదనం వల్ల వచ్చే గొంతు సమస్యలు కొన్ని రోజుల్లో లేదా వారాల్లో తగ్గిపోతాయి. అయితే లక్షణాలు తగ్గకుండా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. గొంతులో చికాకు 2 వారాలకంటే ఎక్కువ కొనసాగడం, జ్వరం, తీవ్రమైన నొప్పి ఉంటే లేదా మింగడం కష్టంగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వసంత కాలంలో గొంతు ఎండిపోవడం సాధారణమే. ఇది ఎక్కువగా పుప్పొడి అలర్జీలు, పోస్ట్-నాసల్ డ్రిప్, కాలుష్యం, పొడి గాలి వల్ల వస్తుంది. అయితే సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను సులభంగా నియంత్రించవచ్చునని, కొద్దిపాటి జాగ్రత్తలతో వసంత కాలాన్ని ఆరోగ్యంగా ఆనందించవచ్చునని వైద్యులు చెబుతున్నారు.

# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వాఖ్యలు సిగ్గుచేటు.

## విద్యార్థులకి క్షమాపణలు చెప్పాలి.

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి.

కడప గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) కడప నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని శనివారం విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమానవీయం. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు "మిధ్య" అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం. భారతదేశంలో 84% మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని "గాడిద గుడ్డు" అని సంబోధించడం ఆకలిని కించపరచడం. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని "బిచ్చం" అని పిలవడం సిగ్గుచేటు. గరికపాటి వ్యాఖ్యలు కనీస "విజ్ఞత లేనివి", ఏనాడయిన కార్పోరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటు పేద పిల్లలకు అందించే భోజనంపై విషం కక్కటం దుర్మార్గం. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. పిల్లలను అవమానించిన గిరికపాటి నరసింహారవు క్షమాపణలు చెప్పాలి. ఎస్ఎఫ్ఐ కడప జిల్లా కమిటీ డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే బడ్జెట్ ను సమీక్షించి బిసిల బడ్జెట్ ను రూ.20 వేల కోట్లకుపెంచాలి

## 14 బీసీ సంఘాల అత్యవసర సమావేశం డిమాండ్



హైదరాబాద్ మార్చ్ 21 బడ్జెట్ లో బీసీలకు తీరని అన్యాయం చేశారని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ, అర్.కృష్ణయ్య ద్వజమెత్తారు. రాష్ట్రంలో బీసీ ఉద్యమం బలంగా ఉన్న తరుణంలో ఐది బీసీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ పై 14 బీసీ సంఘాల అత్యవసర సమావేశం జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బడ్జెట్ లో రూ.3 లక్షల 24 వేల కోట్లలో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించి తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంతో పాటు కామారెడ్డి డెకరేషన్ లో ప్రతి యేటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించి, మూడు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి కూడా వాగ్దానం నెరవేర్చలేదని విమర్చించారు.. తక్షణమే బడ్జెట్ ను సమీక్షించి ఎన్నికల వాగ్దానం ప్రకారం బడ్జెటు రూ.20 వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేసారు.. బీసీ కార్పోరేషన్, బీసీ కుల ఫెడరేషన్లకు రూ.10 వేల కోట్లు కేటాయించాలని,ఒక్కో బీసీ కుటుంబానికి రూ.20 లక్షలతో పాటు 80 శాతం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు రాజేందర్, అనంతయ్య, జిల్లపల్లి అంజి, శివ కుమార్, నికిల్ ,ఆశిష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమన్నను దర్శించుకున్న మల్టీ జోన్1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి,శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన ఐజీపీ కి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఈవ ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి పోలీసు అధికారులతో మాట్లాడుతూ, దక్షిణకాశిగా పేరుగాంచిన వేములవాడకు దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని అన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఈవో ఎల్. రమాదేవి, వేములవాడ మరియు సిరిసిల్ల డీఎస్పీలు శ్రీనివాస్, నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగఉదయం

**ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

రంజాన్ పండుగ సందర్భంగా వనపర్తి పట్టణంలోని గోపాల్పేట రోడ్ లో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించుకుంటారని రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో నిష్టగా ముస్లిం సోదరులు మాసము మొత్తం ప్రార్థనలు చేసుకుని రంజాన్ పండుగ రోజున ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి కుల మతాలకతీతంగా ఈ పండగలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసుకోవడం ఐక్యతకు మారుపేరని ఎమ్మెల్యే పేర్కొన్నారుకార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జూఇఇ సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వారికి ఆదిత్య, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం సోదరులు మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పెద్ద పేట

## డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ముస్లిం మైనార్టీల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని డిసిసి బ్యాంక్ చైర్మన్ రెడ్డి ప్రత్యేకంగా గుర్తుచేశారు. ముస్లిం మైనార్టీల సామాజిక, ఆర్థిక ఎదుగుదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతోందని ఆయన స్పష్టం చేశారు.మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశామని ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక బృహత్తర కార్యక్రమాలను చేపట్టిందని, వారి అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.ఇస్లాం మతంలో ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే 'హజ్ యాత్ర'కు వెళ్లే పేద ముస్లింలకు ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని గుర్తుచేశారు.ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా వారి కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు.. సమాజంలో శాంతి, సోదరభావం వెల్లివిరియాలని కోరుకుంటూ, ఈ రంజాన్ పండుగను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు

# ఆస్తుల లొల్లికి ఫుల్ స్టాప్... కామానా....



విజయవాడ, మార్చి 21, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఆస్తుల చిచ్చు మరోసారి బహిర్గతమైంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సోదరి షర్మిల, తల్లి విజయమ్మలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ లో వేసిన పిటిషన్‌కు కౌంటర్‌గా విజయమ్మ శుక్రవారం ఒక కీలక అఫిడవిట్‌ను దాఖలు చేశారు. "వైఎస్సార్ బ్రతికున్నంత వరకు ఆస్తుల పంపకం జరగలేదు.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని ఆమె ఈ అఫిడవిట్ ద్వారా స్పష్టం చేశారు. విజయమ్మ తన అఫిడవిట్‌లో జగన్ వాదనలను పూర్తిగా తప్పుపట్టారు. 2009లో వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే. ఆస్తుల పంపకం ఎప్పుడూ అధికారికంగా జరగలేదన్నారు. తన మనవలు, మనవరాళ్లు నలుగురికి ఆస్తులను సమానంగా పంచాలన్నదే వైఎస్సార్ ఉద్దేశ్యం, ఆజ్ఞ అని ఆమె అఫిడవిట్‌లో పేర్కొన్నారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు, ఎంఓయూ లో లేని బెంగళూరులోని యలహంక ఇల్లు కూడా షర్మిలదేనని, అది వైఎస్సార్ ఆజ్ఞ అని తెలిపారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి అంటే షర్మిల పిల్లలకు అన్యాయం చేశాడని, ఇప్పటికైనా వారికి న్యాయం చేస్తాడని తల్లిగా ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ అఫిడవిట్‌ను వైఎస్ విజయమ్మ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ లో సమర్పించారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్ల బదిలీకి సంబంధించి జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆమె ఈ వివరణ ఇచ్చారు. ఈ పత్రాన్ని నోటరీ చేయించి, అధికారికంగా ట్రిబ్యూనల్‌కు అందజేశారు. షర్మిల ఆస్తుల కోసం పాకులాడుతోందంటూ జరుగుతున్న ప్రచారాన్ని విజయమ్మ తీవ్రంగా ఖండించారు. షర్మిల వద్ద ఉన్న ఆస్తులు జగన్ ఇచ్చినవి కావు, అవి ఆమెకు రావాల్సిన వాటా మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే తనను బినామీగా చిత్రీకరించవద్దని, దేవుడి సాక్షిగా తాను చెబుతున్నవన్నీ వాస్తవాలేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అసత్య ప్రచారాలను మానుకోవాలని మీడియాను వేడుకున్నారు. గతంలో వైఎస్ జగన్, షర్మిల మధ్య జరిగిన ఎంఓయూ ప్రకారం కొన్ని ఆస్తులను బహుమతిగా ఇస్తానని జగన్ పేర్కొన్నారు. వైఎస్ ఫ్యామిలీ ఆస్తులపై ఇంటాబయటా పెద్ద రచ్చ జరుగుతోంది. పలువురు వైసీపీ నేతలు ఈ అంశంపై ప్రెస్ మీట్లు పెట్టి షర్మిలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫిడవిట్ ద్వారా ఆస్తులపై వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఇందులో అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఇప్పటివరకు అసలు జరగలేదని ఆమె కుండబద్దలు కొట్టారు. జగన్ ఎంవోయూరాసింది కూడా షర్మిల హక్కును గుర్తించేనని, అది ఏమాత్రం దానం కాదని ఆమె స్పష్టం చేశారు. వైసీపీ నేతలు మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని విజయమ్మ గోబెల్స్ ప్రచారంగా అభివర్ణించారు. షర్మిలకు జగన్ వేల కోట్లు ఇచ్చారని ప్రచారం చేయడంపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటి వరకు ఇచ్చిన డబ్బు ఆస్తి పంపకం కాదని, వ్యాపార లాభాల నుంచి ఇచ్చిన డివిడెండ్ మాత్రమేనని ఆమె క్లారిటీ ఇచ్చారు. "నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుక్కి తెలుసు" అని అనడం ద్వారా విజయమ్మ ఒక తల్లిగా జగన్ మనస్సాక్షిని తట్టిలేపే ప్రయత్నం చేశారు. తన మేనల్లుడికి, మేనకోడలికి (షర్మిల పిల్లలకు) జగన్ అన్యాయం చేస్తున్నాడని ఆవేదన చెందారు. సరస్వతి సిమెంట్స్‌తో పాటు బెంగళూరులోని యలహంక ప్యాలెస్ కూడా షర్మిలదేనని ఆమె తేల్చి చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం తన కుటుంబాన్ని వాడుకోవద్దని ఆమె మీడియాను కోరారు. అసత్యాలు ప్రచారం చేస్తున్న వారెవరైనా సరే, దేవుడి న్యాయమే అంతిమమని ఆమె పేర్కొనడం ద్వారా నైతిక పైచేయి సాధించే ప్రయత్నం చేశారు. ఈ అఫిడవిట్ ద్వారా విజయమ్మ ఒక ముఖ్యమైన సాక్షిగా మారారు. రేపు కోర్టులో ఆస్తుల వివాదం నడిచినప్పుడు, వైఎస్సార్ బతికున్నప్పుడు ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులేనని ఆమె చెప్పిన మాటలు జగన్‌కు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. షర్మిల ఒంటరిగా పోరాడుతుందనే భావన కలగకుండా, కుటుంబ పెద్దగా విజయమ్మ ఆమె పక్షాన నిలిచారు. వైఎస్సార్ ఆశయం ప్రకారం నలుగురు మనవలకు సమాన వాటా దక్కాలనే పాయింట్‌ను ఆమె బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. "దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలే" అని ముగించడం ద్వారా విజయమ్మ ఈ వివాదానికి అత్యున్నత ప్రాధాన్యతను ఇచ్చారు. అధికార బలంతోనో, అబద్ధపు ప్రచారాలతోనో గెలవాలని చూసేవారికి ఆమె పరోక్షంగా చురకలు అంటించారు. వైఎస్ కుటుంబంలో ఆర్థిక చిచ్చు ఇప్పట్లో తగ్గేలా లేదు. వైయస్ కుటుంబ ఆస్తుల వివాదంలో తల్లి విజయమ్మ తాజాగా వేసిన అఫిడవిట్ ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారుతుంది. తన సొంత కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి.. తన మనవలైన షర్మిల పిల్లలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడంటూ ఆమె నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో ఆఫిడవిట్ దాఖలు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంతవరకు ఆస్తుల పంపకం జరగలేదని.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులేనని ఆమె తేల్చి చెప్పారు. తన నలుగురు మనవలు, మనవరాళ్లకు ఆస్తులను సమానంగా పంచాలన్నదే రాజశేఖర్ రెడ్డి ఆఖరి కోరికగా, ఆజ్ఞగా ఆమె గుర్తు చేశారు. కొంతకాలంగా వైఎస్ కుటుంబంలో ఆస్తి వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు ఇతర ఆస్తుల విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విజయమ్మ తన కుమార్తె షర్మిలకు అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్మోహన్ రెడ్డి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. తన తల్లి షేర్ ను చెల్లెలు షర్మిల దక్కించుకోవడంపై పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గత కొద్దిరోజులుగా వాదనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫిడవిట్ దాఖలు చేశారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి దక్కాల్సిన వాటాలు ఇవ్వకుండా మోసం చేయడం పై విజయమ్మ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు యలహంక ఇల్లు కూడా షర్మిల దేనని.. ఇది వైయస్సార్ స్వయంగా ఇచ్చిన ఆదేశమని ఆమె స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కారణాలతో లేదా ఇతర విభేదాలతో తన చెల్లెలి పిల్లలకు రావాల్సిన ఆస్తులను జగన్ అడ్డుకోవడం ధర్మం కాదని ఆమె ఆ ప్రత్యేక న్యాయస్థానానికి పేర్కొన్నారు. షర్మిల అడుగుతోంది కేవలం తన పిల్లల భవిష్యత్తు కోసం ఆమెకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటాయే తప్ప.. జగన్ ఇచ్చే బహుమతి కాదని కూడా తేల్చి చెప్పారు. జగన్ తన తల్లి మాటలను మన్నించి తన సోదరికి న్యాయం చేస్తారా? లేక ఈ వివాదం రాజకీయ రచ్చగా మారుతుందా? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. అయితే, రాజకీయ కారణాలు, ఇతర విభేదాల వల్ల ఆ ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు జగన్ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించగా, అది తన హక్కు అని షర్మిల వాదిస్తున్నారు. ఇప్పుడు విజయమ్మ నేరుగా రంగంలోకి దిగి షర్మిల వైపు నిలబడటంతో ఈ వివాదం కొత్త మలుపు తిరిగింది.

## మంగళగిరి మోడల్ సాధ్యమేనా

గుంటూరు మార్చి 21, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో యువనేత, మంత్రి నారా లోకేష్ తన పనితీరుతో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి రికార్డు మెజారిటీతో విజయం సాధించిన తర్వాత, నియోజకవర్గ అభివృద్ధి , ప్రజా సంక్షేమం విషయంలో ఆయన అనుసరిస్తున్న వ్యూహాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే, లోకేష్ సృష్టిస్తున్న ఈ స్టాండర్డ్ ను అందుకోవడంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం వెనుకబడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నారా లోకేష్ మంగళగిరిలో కేవలం ఒక ఎమ్మెల్యేగా కాకుండా, ఒక వ్యవస్థగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. మంత్రిగా రాష్ట్రస్థాయి బాధ్యతల్లో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అటు ఐటీ, విద్యాశాఖల మంత్రిగా సచివాలయంలో ఫైళ్లను క్లియర్ చేస్తూనే, ఇటు మంగళగిరిలోని పాఠశాలలకు ఆకస్మిక తనిఖీలకు వెళ్లడం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం వంటి చర్యల ద్వారా గ్రౌండ్ లెవల్‌లో బలమైన ముద్ర వేస్తున్నారు. పర్యటనల్లో ప్రోటోకాల్ ఆడంబరాలు లేకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యకు వెళ్లడం ఆయన పనితీరులోని ప్రత్యేకత. లోకేష్ తనను తాను ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుకుంటున్న తరుణంలో, టీడీపీలోని చాలామంది ఎమ్మెల్యేలు మాత్రం పాత ధోరణిలోనే సాగుతున్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కంటే వ్యక్తిగత ఆధిపత్యం, స్థానిక వివాదాలు మరియు కాంట్రాక్టుల చుట్టూ కొందరు నేతలు తిరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. లోకేష్ తరహాలో టెక్నాలజీని వాడుకోవడం లేదా సోషల్ మీడియా ద్వారా ప్రజలతో నిరంతరం టచ్‌లో ఉండటం వంటి అంశాలను వీరు లైట్ తీసుకుంటున్నారు. ఫలితంగా, కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, ఎమ్మెల్యేలు వివాదాల్లో చిక్కుకుంటున్నారు. లోకేష్ పనితీరును అందరూ అనుసరించాలని టీడీపీ హైకమాండ్ బహిరంగంగా ఆదేశాలు ఇస్తున్నట్లు కనిపిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలను మోటివేట్ చేయడంలో మాత్రం పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విశ్లేషణలు వస్తున్నాయి. బహుశా సీనియర్ ఎమ్మెల్యేల పనితీరును ఒక్కసారిగా మార్చడం సాధ్యం కాదన్న ఉద్దేశంతో అధిష్టానం ఉందేమో కానీ, లోకేష్ సాధిస్తున్న ఫలితాలను చూసైనా నేతలు మారాలన్న ఒత్తిడి క్యాడర్ నుంచి పెరుగుతోంది. లోకేష్ తన శాఖల్లో చూపిస్తున్న వేగాన్ని పార్టీ యంత్రాంగం మొత్తం అందిపుచ్చుకోలేకపోవడం ఒక లోపంగా కనిపిస్తోంది. రాజకీయాల్లో ఇప్పుడు వ్యక్తిగత ఇమేజ్ కంటే ప్రజాబలం ముఖ్యం. లోకేష్ తన ఇమేజ్‌ను మంగళగిరిలో చేసిన సేవా కార్యక్రమాల ద్వారా పెంచుకున్నారు. కానీ, చాలామంది ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తారన్న ముద్రను చెరిపేసుకోలేకపోతున్నారు. లోకేష్ సెట్ చేసిన స్టాండర్డ్స్ ఒక రకంగా టీడీపీ నేతలకు సవాల్‌గా మారాయి. ఆయన వేగాన్ని తట్టుకుని నిలబడాలంటే, ఎమ్మెల్యేలు తమ పనితీరును సమూలంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నారా లోకేష్ ఇప్పుడు 'నెక్స్ట్ జనరేషన్' లీడర్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నారు. కేవలం లోకేష్ ఒక్కరు కష్టపడితే సరిపోదని, పార్టీలోని ఎమ్మెల్యేలందరూ అదే స్థాయిలో కష్టపడితేనే 2029 ఎన్నికల నాటికి టీడీపీ మళ్ళీ తిరుగులేని శక్తిగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి లోకేష్‌ను చూసి ఈ ఎమ్మెల్యేలు ఎప్పుడు చక్కబడతారో వేచి చూడాలి.

## వార్నింగ్ లతో సరి...

విజయవాడ, మార్చి 21,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో టీడీపీ వ్యవహార శైలి పై ఇటీవల చర్చలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పార్టీ నేతల ప్రవర్తనపై ఆరోపణలు వస్తున్నప్పటికీ, వాటిపై కఠిన చర్యలు తీసుకోవడంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మృదువైన వైఖరిని అవలంబిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాయకులు దారి తప్పుతున్నారని సమీక్షలు నిర్వహించడం, వారిని హెచ్చరించడం వరకే పరిమితమవుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల ఏలూరు ( ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ వ్యవహారం ఈ చర్చకు మరింత బలం చేకూర్చింది. ఇప్పటికే 2024లో డ్రగ్స్ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఆయనపై మరోసారి అదే విధమైన ఆరోపణలు రావడం పార్టీకి ఇబ్బందికర పరిస్థితిని తీసుకొచ్చింది. గతంలో కూడా ఈ విషయంపై సీరియస్‌గా స్పందించినట్టు ప్రకటించినప్పటికీ, వాస్తవానికి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు విమర్శలకు దారితీస్తోంది. చంద్రబాబు పాలనలో విజన్, అభివృద్ధి, పారదర్శకత వంటి అంశాలు ప్రాధాన్యం పొందుతున్నప్పటికీ, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో మాత్రం క్రమశిక్షణ లోపిస్తున్నదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేలు ఎంపీలు మధ్య విభేదాలు బయటపడటం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. క్షేత్రస్థాయిలో కూడా నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం కార్యకర్తల్లో అసంతృప్తిని పెంచుతోంది. ఈ పరిస్థితుల్లో కనీసం ఒక నాయకుడిపై అయినా కఠిన చర్యలు తీసుకుని ఉదాహరణ చూపించాల్సిన అవసరం ఉందని పార్టీ సీనియర్లు భావిస్తున్నారు. కానీ ప్రతి సారి "హెచ్చరించాం" అనే ప్రకటనలతో సరిపెట్టుకోవడం సమస్యను మరింత పెంచుతోందని అంటున్నారు. ఈ విధానం వల్ల నాయకులు తమ ప్రవర్తనను మార్చుకోవాలనే ఒత్తిడి అనుభవించడంలేదని కూడా అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షం వైసీపీ పై దాడి చేయాల్సిన పరిస్థితుల్లో, తమ పార్టీ లోపాలే ముందుకు రావడం టీడీపీకి ఇబ్బందిగా మారుతోంది. ఒకవైపు ప్రభుత్వ పనితీరు గురించి చెప్పుకోవాల్సిన సమయంలో, మరోవైపు నాయకుల వివాదాలు చర్చకు రావడం వల్ల పార్టీ ఇమేజ్‌పై ప్రభావం పడుతోంది. సీనియర్ నాయకులు సూచిస్తున్నది ఏమిటంటే, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై స్పష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే క్రమశిక్షణను పునరుద్ధరించవచ్చని. సంఘటనలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే నియంత్రణ చర్యలు తీసుకోవాలని వారు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి చూస్తే, టీడీపీకి ప్రస్తుతం ఉన్న సవాలు కేవలం రాజకీయ ప్రత్యర్థులతో మాత్రమే కాదు, పార్టీ అంతర్గత వ్యవహారాలను సరిచేసుకోవడంలో కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో నాయకత్వం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో పార్టీ దిశను నిర్ణయించే అవకాశముంది.

### గుడ్‌న్యూస్..
### ఒకేసారి 3 నెలల రేషన్ పంపిణీ!

పేద ప్రజలకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్‌ను ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు వెల్లడించింది. రాష్ట్రాలకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ప్రజలకు సౌలభ్యం కల్పించడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. ఈ విధానంతో లబ్ధిదారులు తరచూ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. రాబోయే మూడు నెలలకు సరిపడే బియ్యం, గోధుమలు వంటి ధాన్యాలు ఒకేసారి అందజేయనున్నారు. అదనంగా, ఈ కార్యక్రమాన్ని త్వరలోనే దేశవ్యాప్తంగా అమలు చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## వడివడిగా రైల్వే జోన్ అడుగులు

విశాఖపట్టణం, మార్చి 21, ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్దాల కల అయిన విశాఖపట్నం రైల్వే జోన్ సౌత్ కోస్ట్ రైల్వే - ఎస్‌సీఓఆర్ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర విభజన హామీల్లో ప్రధానమైన ఈ జోన్ ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే అన్ని అడ్డంకులు తొలిగిపోయాయని, విశాఖలోని ముడసర్లోవ వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 52.2 ఎకరాల భూమిని రైల్వే శాఖ స్వాధీనం చేసుకుందని ఆయన వెల్లడించారురైల్వే జోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 106.89 కోట్లు మంజూరు చేయగా, ఇప్పటికే పునాది పనులు పూర్తయ్యాయి. 2025 జనవరిలోనే ఈ ప్రాజెక్టుకు అధికారికంగా శంకుస్థాపన జరిగింది. అయితే, భవన నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, తక్షణమే పాలన సాగించేందుకు వీలుగా విశాఖలోనిభవనం ది డెక్ ను సిద్ధం చేశారు. త్వరలోనే ఇక్కడి నుండే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి జనరల్ మేనేజర్ ,ఇతర ఉన్నతాధికారుల నియామక ప్రక్రియ కూడా పూర్తయినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే కేటాయింపుల విషయంలో కేంద్రం రికార్డు స్థాయి నిధులు కేటాయిస్తోంది. 2009-14 మధ్య కాలంలో ఏటా సగటున రూ. 886 కోట్లు మాత్రమే ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీకి ఏకంగా రూ. 9,417 కోట్లు కేటాయించడం విశేషం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు కొత్త లైన్లు , డబ్లింగ్ పనులతో కలిపి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. గతంతో పోలిస్తే ట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపైందని, ఏటా సగటున 143 కి.మీల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. కొత్త ప్రాజెక్టుల విషయానికి వస్తే, అమరావతి రాజధాని ప్రాంతాన్ని అనుసంధానిస్తూ ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు మధ్య 57 కి.మీల కొత్త రైల్వే లైన్ కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. దీనికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. అలాగే విజయవాడ-గూడూరు మూడవ లైన్, గుంతకల్-గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇవి పూర్తయితే ఏపీలో రైలు ప్రయాణం మరింత వేగవంతం కావడమే కాకుండా రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని పేర్కొన్నారు. మొత్తానికి, విశాఖ రైల్వే జోన్ కార్యరూపం దాల్చడం మరియు భారీ స్థాయిలో నిధుల కేటాయింపులు జరగడం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేయనుంది. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రైల్వే శాఖ చేపట్టిన ఈ చర్యలు రాష్ట్ర రవాణా ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. త్వరలోనే విశాఖ నుంచి జోన్ పాలన ప్రారంభం కానుండటం గమనార్హం.

## జనసేనతో బాలినేని,కొలిక్కి వచ్చినట్టేనా

ఒంగోలు, మార్చి 21 ప్రకాశం జిల్లా రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి చుట్టూ గత కొద్దిరోజులుగా నడుస్తున్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఆయన జనసేనను వీడి తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) గూటికి చేరుతారనే ప్రచారానికి పవన్ కల్యాణ్‌తో జరిగిన భేటీతో చెక్ పడింది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 'ఒంగోలు గిత్త'గా పేరుగాంచిన బాలినేని శ్రీనివాస రెడ్డి, ఎన్నికల అనంతరం వైసీపీని వీడి జనసేనలో చేరడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే, గత వారం రోజులుగా ఆయన పార్టీ మారుతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో, ముఖ్యంగా వైసీపీ అనుకూల మీడియా వర్గాల్లో జోరుగా ప్రచారమయ్యాయి. వార్తా సేవబాలినేని వైసీపీని వీడి జనసేనలో చేరినప్పటికీ, పాత పార్టీ నేతలతో ఆయనకు ఉన్న సంబంధాలు, ప్రకాశం జిల్లాలో మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఆయన అసంతృప్తిగా ఉన్నారనే వార్తలు పుట్టుకొచ్చాయి. "బాలినేని మళ్ళీ సొంత గూటికి" అనే శీర్షికలతో వైసీపీ సోషల్ మీడియా విభాగం పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించింది. జగన్ మోహన్ రెడ్డి పట్ల ఆయనకు ఉన్న సానుకూలతను అస్త్రంగా చేసుకుని, ఆయన జనసేనలో ఇమడలేకపోతున్నారనే సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది. అయితే అలాంటి ఊహాగానాలకు ముగింపు పలుకుతూ బుధవారం బాలినేని శ్రీనివాస రెడ్డి మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆయన కుమారుడు ప్రణీత్ రెడ్డి కూడా పాల్గొనడం విశేషం. కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమే కాకుండా, జిల్లా రాజకీయాలు, భవిష్యత్తు కార్యాచరణపై పవన్‌తో ఆయన సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఇవాళ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన విడుదల చేసిన పోస్టర్లలో పవన్ కల్యాణ్ ఫోటోను ప్రముఖంగా ఉంచడం ద్వారా, తాను జనసేనలోనే కొనసాగుతున్నాననే స్పష్టమైన సందేశాన్ని కేడర్‌కు, ప్రత్యర్థి పార్టీలకు పంపారు. బాలినేని పార్టీ మారుతున్నారనేది వైసీపీ ఆడుతున్న 'మైండ్ గేమ్' అని ఆయన వర్గీయులు చెప్తున్నారు. జిల్లాలో జనసేన బలపడకుండా చూసేందుకు, కార్యకర్తల్లో గందరగోళం సృష్టించేందుకే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు మండిపడుతున్నారు. ఒక సీనియర్ నేత పార్టీ మారి, మళ్ళీ వెనక్కి వస్తున్నారనే ప్రచారం ద్వారా జనసేన ప్రతిష్టను తగ్గించాలనుకుంటున్నారని చెప్తున్నారు. బాలినేని వెంట వచ్చిన అనుచరుల్లో అభద్రతా భావాన్ని నింపాలనుకుంటున్నారనేది వారి ఆరోపణ. వార్తా సేవప్రకాశం జిల్లాలో బాలినేనికి బలమైన కేడర్ ఉంది. ఆయన జనసేనలో ఉండటం కూటమికి పెద్ద ప్లస్ పాయింట్. ఒకవేళ ఆయన నిజంగానే వెనుదిరిగితే జిల్లాలో జనసేన డీలా పడే అవకాశం ఉండేది. కానీ, తాజా భేటీతో జనసైనికుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. పవన్ కల్యాణ్ కూడా బాలినేని అనుభవాన్ని జిల్లా అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి వాడుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. కానీ, ఒక నాయకుడి వ్యక్తిగత నిర్ణయాలపై సాగే తప్పుడు ప్రచారం తాత్కాలికంగా గందరగోళం సృష్టించినా, వాస్తవాలు వెలుగులోకి వచ్చినప్పుడు అది సదరు ప్రచారం చేసిన పార్టీకే నష్టం చేకూరుస్తుంది. బాలినేని శ్రీనివాస రెడ్డి పవన్ కల్యాణ్‌ను కలవడంతో ప్రకాశం జిల్లా రాజకీయాల్లో నెలకొన్న నీలినీడలు తొలగిపోయాయి. ఆయన తన రాజకీయ భవిష్యత్తును జనసేనతోనే ముడివేసుకున్నారని ఈ భేటీతో రూఢీ అయింది.

## తెలంగాణకు త్వరలో ప్రధాని మోదీ పర్యటన

త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు రానున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో బీజేపీ భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తోంది. పరేడ్ గ్రౌండ్‌లో సభ నిర్వహించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

## మంటల్లో బస్సు దగ్ధం..ప్రయాణికులు సురక్షితం



విజయనగరం జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. బస్సు వెనుక టైర్ పేలడంతో మంటలు చెలరేగాయి. భువనేశ్వర్ నుంచి మల్కన్ గిరికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. టైర్ పేలగానే అప్రమత్తమైన డ్రైవర్, ప్రయాణికులను దించేశారు. మంటల ధాటికి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో బస్సులో 37 మంది ప్రయాణికులు ఉన్నారు.

## జగన్ కుమారుతున్న వ్యూహకర్తలు

విజయవాడ, మార్చి 21, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం తన రాజకీయ ప్రస్థానంలో అత్యంత కీలకమైన వ్యూహకర్తల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, పార్టీని గాడిలో పెట్టేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి రావడం లేదు. 2019లో అఖండ విజయానికి కారకుడైన ప్రశాంత్ కిషోర్‌ను దూరం చేసుకున్న ఐప్యాక్ పై భారం వేసిన జగన్, ఫలితాల తర్వాత వారిని పూర్తిగా పక్కన పెట్టేశారు. ఎన్నికలకు ముందు ఐప్యాక్ కార్యాలయానికి వెళ్లి మనం సుదీర్ఘ కాలం కలిసి ప్రయాణం చేద్దాం అని చెప్పిన జగన్, ఫలితాల షాక్‌తో నిర్ణయాన్ని మార్చుకున్నరా?.ఐప్యాక్ నిష్క్రమణ తర్వాత వైసీపీ శిబిరంలో పలువురు వ్యూహకర్తల పేర్లు వినిపించాయి. ముఖ్యంగా బీజేపీ కోసం పనిచేసిన అనుభవం ఉన్న శంతను సింగ్ వంటి వారిని లైన్‌లోకి తెచ్చినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత మరికొందరు జాతీయ స్థాయి కన్సల్టెంట్లను సంప్రదించినా, జగన్ తీరు , ఆయన ఆలోచనా విధానానికి అనుగుణంగా ఎవరూ ఇమడలేకపోతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. తాజాగా ఈషా సింగ్ అనే యువ వ్యూహకర్త పేరు తెరపైకి వచ్చింది. ఈమె గతంలో పలువురు ప్రముఖులకు సోషల్ మీడియా, పొలిటికల్ బ్రాండింగ్ విభాగాల్లో పనిచేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె నేతృత్వంలో వైసీపీకి కొత్త ఇమేజ్ ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.జగన్ మోహన్ రెడ్డి మనస్తత్వం ప్రకారం ఆయన ఒకసారి నమ్మితే పూర్తి బాధ్యతలు అప్పగిస్తారు, కానీ ఆశించిన ఫలితాలు రాకపోతే అంతే వేగంగా నిర్ణయాలు తీసుకుంటారు. ఆయనకు కేవలం డేటా మాత్రమే కాదు, తన వ్యక్తిత్వాన్ని , క్షేత్రస్థాయి క్యాడర్ భావోద్వేగాలను ప్రతిబింబించే వ్యూహాలు కావాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వ్యూహకర్తలు కేవలం సోషల్ మీడియా మేనేజ్‌మెంట్‌కు పరిమితమవుతున్నారే తప్ప, ప్రత్యర్థి కూటమిని ఢీకొట్టే బలమైన రాజకీయ అజెండాను సృష్టించడంలో విఫలమవుతున్నారనే అభిప్రాయం ఉంది.ప్రస్తుత గందరగోళ పరిస్థితుల్లో, కొత్తవారు ఎవరూ నిలదొక్కుకోలేకపోతుండటంతో.. వైసీపీ చివరకు తన పాత మిత్రుడు ప్రశాంత్ కిషోర్ వైపే మళ్ళీ మొగ్గు చూపే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అప్పట్లో పీకే ఇచ్చిన క్షేత్రస్థాయి రిపోర్టులు, అభ్యర్థుల ఎంపికలో ఆయన సలహాలు జగన్‌కు బాగా కలిసి వచ్చాయి. ఒకవేళ కొత్త టీమ్‌లు ఆశించిన స్థాయిలో పార్టీని పుంజుకునేలా చేయలేకపోతే, రాబోయే రోజుల్లో మిషన్ 2029 కోసం జగన్ మళ్ళీ పీకే శిబిరాన్ని ఆశ్రయించినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెబుతున్నారు. అయితే పీకే ఆసక్తి చూపిస్తారా అన్నది మాత్రం చెప్పడం కష్టమే.

### దేవాన్ష్ జన్మదినం

### శ్రీవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు కుటుంబం

తిరుమలలో వేంకటేశ్వర స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి హోదా లో మహా ద్వారా ప్రవేశ అవకాశం ఉన్నా సామాన్య భక్తుల్లా శ్రీవారి దర్శనానికి సీఎం చంద్రబాబు కుటుంబం వచ్చింది. ఎప్పుడు శ్రీవారి దర్శనానికి వెళ్ళినా వైకుంఠం క్యూ కాంప్లెక్సు నుంచే అయన దర్శనానికి వెళ్తున్నారు. మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీవారి దర్శనానికి సీఎం చంద్రబాబు కుటుంబం వచ్చింది. ముఖ్యమంత్రి వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేష్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి, దేవాన్ష్ వున్నారు.

శ్రీవారి దర్శనం అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన కాంప్లెక్స్ లో అన్న ప్రసాద వితరణ చేసారు. ఒక్కరోజు అన్నదానానికి వ్యయం అయ్యే రూ.44 లక్షల విరాళాన్ని ఇప్పటికే అయన అందించారు. ఇప్పటికీ 12 మార్లు అన్నదానానికి ఎస్వీ అన్నదాన ట్రస్ట్ కు విరాళం సీఎం చంద్రబాబు ఇచ్చారు.

## అజార్ త్యాగయ్యేనా
## మెడమీద వేళాడుతున్న కత్తి

హైదరాబాద్, మార్చి 21, తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం మాజీ క్రికెటర్, ప్రస్తుత మంత్రి మహ్మద్ అజారుద్దీన్ ఎమ్మెల్సీ నియామక అంశం హాట్ టాపిక్‌గా మారింది. మంత్రివర్గంలో సభ్యుడిగా ఉండి, ఏ సభలోనూ సభ్యత్వం లేని మహ్మద్ అజారుద్దీన్ రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక క్లిష్ట దశకు చేరుకుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలలలోపు శాసనసభ శాసనమండలి సభ్యుడిగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అజారుద్దీన్ గడువు ఏప్రిల్ ఆఖరుతో ముగుస్తుండటంతో, ఆయన పదవిపై సందిగ్ధత నెలకొంది.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన అజారుద్దీన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఆయనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఈ ప్రక్రియ ప్రారంభం నుంచీ అనేక న్యాయపరమైన, రాజకీయపరమైన చిక్కులను ఎదుర్కొంటోంది. మొదట ప్రొఫెసర్ కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల పేర్లను గవర్నర్ కోటా కింద సిఫార్సు చేయగా, గత ప్రభుత్వం నియమించిన అభ్యర్థుల తిరస్కరణపై సుప్రీంకోర్టులో కేసు దాఖలైంది. దీంతో ప్రభుత్వం తన ప్రతిపాదనలను మార్చాల్సి వచ్చింది. రెండోసారి కోదండరాంతో పాటు అజారుద్దీన్ పేరును ప్రభుత్వం సిఫార్సు చేసింది.సుప్రీంకోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నందున గత గవర్నర్ ఈ ఫైల్‌పై నిర్ణయం తీసుకోలేదు. అయితే, ఫిబ్రవరి 3న సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేస్తూ, గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని, కోర్టు విచారణ దానికి అడ్డంకి కాదని స్పష్టం చేసింది. దీంతో అజారుద్దీన్ ఎమ్మెల్సీ నియామకం సుగమం అవుతుందని ప్రభుత్వం భావించినా, అప్పటి గవర్నర్ బదిలీ కావడంతో ఫైల్ మళ్లీ పెండింగ్‌లోకి వెళ్లింది. ప్రస్తుతం కొత్త గవర్నర్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.ఏప్రిల్ నెలాఖరు లోపు అజారుద్దీన్ ఎమ్మెల్సీగా ప్రమాణం చేయకపోతే, ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఇది ప్రభుత్వానికి నైతికంగా ఇబ్బందికరంగా మారుతుంది. ఒకవైపు అజారుద్దీన్ నియామకం పెండింగ్‌లో ఉండగానే, రాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉంటాయనే ప్రచారం జోరందుకుంది. ముఖ్యంగా లంబాడా వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చినప్పటికీ అమలు కాకపోవడంతో, బాధితులు హైకోర్టును ఆశ్రయించవచ్చని న్యాయస్థానమే సూచించింది. దీంతో ఈ వ్యవహారం మళ్లీ న్యాయపోరాటంగా మారే అవకాశం ఉంది.ఒకవేళ గడువులోగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకపోతే, అజారుద్దీన్ తన మంత్రి పదవిని కోల్పోవడమే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశం ఉంది. బడ్జెట్ సమావేశాల అనంతరం

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై
### బీఆర్ఎస్ నేతల తిరుగుబాటు

కరీంనగర్ హుజురాబాద్లో బీఆర్ఎస్ నేతల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే కౌశిక్రెడ్డి వ్యవహారశైలిపై బీఆర్ఎస్ నేతల అసంతృప్తి బయటపడింది. 100 మంది నేతలు, కార్యకర్తల రహస్య సమావేశం నిర్వహించారు. పార్టీలో వన్ మెన్ షో చేస్తూ కేడర్ని పట్టించుకోవడం లేదని విమర్శలు గుప్పించారు. వ్యక్తిగత విషయాలను రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కౌశిక్రెడ్డి వైఖరిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసే యోచనలో సీనియర్లు నేతలున్నారు. కాంగ్రెస్ నాయకత్వంతో సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. మంత్రి సమక్షంలో కాంగ్రెస్ చేరే అవకాశం వుందని టాక్..

## కోటి రూపాయల అటెండన్స్ వివాదం

హైదరాబాద్, మార్చి 21, సాధారణంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' ఆప్షన్ ఉంటుందని మనందరికీ తెలుసు. కానీ ఒక రాష్ట్రానికి ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉంటూ సభ గడప తొక్కకుండానే "అటెండెన్స్ అక్కర్లేని అసాధారణ ఉద్యోగి" గా కొత్త రికార్డు సృష్టించారు మన గులాబీ బాస్. 'రాజ్యం పోయినా రాచరికం పోలేదు' అన్న సామెతను నిజం చేస్తూ గజ్వేల్ ఫామ్ హౌస్ నుంచే ప్రజాస్వామ్యాన్ని శాసిస్తున్న తీరుపై ఇప్పుడు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు.సామాన్యుడు ఒక్క రోజు ఆఫీస్ మానేస్తే జీతంలో కోత పడుతుంది. కానీ మన ప్రతిపక్ష నేత గారికి మాత్రం ఇప్పటి వరకు అక్షరాలా రూ. 1.06 కోట్ల జీతభత్యాలు ప్రభుత్వం చెల్లించింది. సభకు వచ్చి ప్రజా సమస్యలపై గళం ఎత్తాల్సిన బాధ్యతను పక్కన పెట్టి, కేవలం అకౌంట్‌లో పడే మెసేజ్‌లకే పరిమితమైన ఈ 'రాజకీయం' చూసి సామాన్యులు నోరెళ్లబెడుతున్నారు. "కోటి రూపాయల జీతం తీసుకుంటూ కోలుకోలేని నిద్రలో ఉండటం" అంటే ఇదేనేమోనని చర్చించుకుంటున్నారు.శివప్రతాప్ శుక్లా అసెంబ్లీలో 'తెలంగాణ రైజింగ్ 2047' అంటూ భవిష్యత్ ప్రణాళికలు వివరిస్తుంటే.. ప్రధాన ప్రతిపక్షం మాత్రం "మేము రాము.. మాకు ఆ విజన్ డాక్యుమెంట్లు పట్టవు" అన్నట్లుగా వ్యవహరించింది. దీనిపై రేవంత్ సెటైర్ వేశారు. ఏఐ (ఎఐ) సునామీ రాబోతోందని గవర్నర్ చెబితే, ప్రతిపక్షం మాత్రం ఇంకా పాత రికార్డులే వేస్తోంది. కనీసం విజన్ డాక్యుమెంట్ చదివారా? అంటే.. "మాకు అధికారం పోయిన దుఃఖం చదవడానికే టైమ్ సరిపోవడం లేదు" అన్నట్లుగా ఉందని ఎద్దేవాచేశాడు.నాలుగు కోట్ల మంది ప్రజలు తమ గొంతుక వినిపిస్తారని అసెంబ్లీ వైపు చూస్తుంటే, ప్రతిపక్ష నాయకుడు మాత్రం గవర్నర్‌కు కనీసం శుభాకాంక్షలు చెప్పడానికి కూడా రాలేదు. సభకు రాకుండా జీతం తీసుకోవడం అనేది ఒక "మాయని మచ్చ" అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అంటే విధులకు హాజరు కాకుండా జీతం తీసుకునే ఈ కొత్త ట్రెండ్‌పై ఇప్పుడు స్పెషల్ క్లాస్ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అసెంబ్లీకి రాకుండా జీతం తీసుకోవడం అనేది 'కళ' అయితే.. అందులో కేసీఆర్ గారు 'ఆస్కార్' రేంజ్ పర్ఫార్మెన్స్ ఇస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెవులు కొరుక్కుంటున్నారు. మరి ఈ 'కోటి రూపాయల అటెండెన్స్' వివాదం ఎటు దారితీస్తుందో చూడాలి!

## చక్రం తిప్పుతున్న కరీంనగర్ నేతలు

కరీంనగర్, మార్చి 21, కరీంనగర్ అంటేనే ఉద్యమాల గడ్డ. నాడు భూస్వాములపై తిరుగుబాటు చేసినా.. తర్వాత రజాకార్లపై తిరగబడినా.. తొలితరం తెలంగాణ ఉద్యమమైనా? మలిదశ తెలంగాణ పోరాటమైనా.. జగిత్యాల జైత్రయాత్ర అయినా.. నక్సల్ ఉద్యమమైనా.. తర్వాత జరిగిన మావోయిస్టు ఉద్యమమైనా కరీనంగర్ వాసులు ఉండాల్సిందే. తాజాగా రాజకీయాల్లోనూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుంటున్నారు. దీంతో తెలంగాణ రాజకీయాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. కేంద్రం, రాష్ట్ర స్థాయిలో జిల్లా నేతలకు కీలక పదవులు దక్కాయి.. దక్కుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలలో ఈ ప్రాంతం ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.కరీంనగర్ నుంచి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నారు. కీలకమైన హోంశాఖ సహాయ మంత్రిగా మోదీ 3.0 క్యాబినెట్‌లో స్థానం దక్కించుకున్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేసినందుకు ఆయనకు దక్కిన గుర్తింపు, గౌరవంగా చెప్పొచ్చు. ఇక తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత జిల్లాకు మూడు మంత్రి పదవులు దక్కాయి. మంథని ఎమ్మెల్యే దుద్దిళ శ్రీధర్‌బాబు కీలకమైన ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్నారు. పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రిగా, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సాంక్షిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు.ఇక అధికాక కాంగ్రెస్‌కు చెందిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు విప్ పదవి దక్కింది. తన పదవికి తగినట్లుగా ఆయన కార్యదక్షత చూపుతున్నారు. తాజాగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను కూడా విప్ పదవులు వరించాయి. దీంతో అసెంబ్లీలో కరీంనగర్ శక్తి మరింత పెరిగింది. ఇక మానకొండూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. ఇక బీఆర్ఎస్‌లో కేటీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. హుజూరాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బీజేపీలో కీలక నాయకుడిగా ఉన్నారు. ఈ పదవులు మూడు పార్టీల్లో కరీనంగర్ జిల్లా బలాన్ని నిరూపిస్తున్నాయి.కరీంనగర్ ప్రాంతం రాజకీయంగా చురుకైన మట్టి కలిగి ఉంది. స్థానిక నాయకులు పార్టీలకు అంకితమై, గ్రామీణ?పట్టణ ప్రజల మద్దతుతో ఎదిగారు. బండి సంజయ్‌కు యువతలో మంచి పట్టు ఉంది. కేటీఆర్ టెక్నాలజీలో యువ ఉద్యోగులను ఆకట్టుకుంటున్నారు. ఈ ట్రెండ్ రాష్ట్ర రాజకీయాలకు కొత్త ఊపు ఇస్తూ, జిల్లాను 'పవర్‌హౌస్'గా మార్చుతోంది.ప్పటికే రెండున్నరేళ్ల పాలన పూర్తి కావొస్తోంది. ఎన్నికలకు ఇంకో రెండున్నరేళ్లే ఉన్నట్లు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఆశావహులు పదవుల కోసం కాంగ్రెస్ పెద్దలపై ప్రెజర్ పెడుతున్నారు. ప్రభుత్వ పెద్దలు కూడా క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు బెర్తులతో మిగిలిపోయిన నామినేటెడ్ పోస్టులు, విప్ పదవుల భర్తీపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే బడ్జెట్ సెషన్ వేళ అసెంబ్లీ, శాసన మండలిలో విప్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

అసెంబ్లీలో కొత్తగా ముగ్గురు విప్‌లకు అవకాశం కల్పించారు.

ఇద్దరు విప్‌లకు ప్రమోషన్..

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో పాటు ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్‌ను విప్‌లుగా నియమించారు. శాసనమండలిలో విప్‌లు లేకపోవడంతో అద్దంకి, బల్మూర్ వెంకట్‌కు అవకాశం దక్కినప్పటికీ..శాసనసభలో మాత్రం ఆల్రెడీ ముగ్గురు విప్‌లు ఉండగా..ఆల్ ఆఫ్ సడెన్‌గా మరో ముగ్గురిని విప్‌లుగా నియమించడంపై సరికొత్త చర్చ జరుగుతోంది.గతంలో విప్‌లుగా నలుగురికి అవకాశం ఇచ్చారు. అందులో ఇద్దరు విప్‌లకు ప్రమోషన్ లభించింది. మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్‌కు అవకాశం దక్కగా..రామచంద్రు నాయక్‌కు డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం కల్పించారు. కానీ ఇంకా రామచంద్రు నాయక్ డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు తీసుకోలేదు. ప్రస్తుతం ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య విప్‌లుగా ఉండగా..కొత్తగా ముగ్గురికి అవకాశం ఇచ్చారుకొత్తగా ఒకేసారి ముగ్గురికి విప్‌లుగా అవకాశం ఇవ్వడం వెనుక..ప్రభుత్వ పెద్దల ఆలోచన మరొకటి ఉందనే టాక్ వినిపిస్తోంది. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే రెండున్నరేళు పూర్తి కావస్తోంది. ఇక మిగిలింది మరో రెండున్నర ఏళ్లు మాత్రమే. ఇక ముందు ముందు రానున్న కాలం ప్రభుత్వానికి అత్యంత కీలకం అని చెప్పొచ్చు. అసెంబ్లీలో ప్రతిపక్షాలు వాయిస్ మరింత పెంచే అవకాశం ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై నిలదీసేందుకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడం ఖాయం. దీంతో అసెంబ్లీ వేదికగా ప్రభుత్వంపై జరిగే దాడిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలనే ఆలోచనతో విప్‌ల సంఖ్య పెంచారనే టాక్ వినిపిస్తుంది.ఇక విప్‌లుగా పనిచేస్తున్న వారికి కూడా ప్రమోషన్ లభించే అవకాశం ఉందనే చర్చ జరుగుతుంది.

గతంలో ఇద్దరికి ప్రమోషన్ దక్కగా..మరో ఇద్దరు కూడా ప్రమోషన్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య ఇద్దరు కూడా మంత్రివర్గంలో ఛాన్స్ కోసం ఆశలు పెట్టుకున్నారు. సామాజిక సమీకరణాలలో భాగంగా తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి అవకాశం ఇవ్వాలని ఆది శ్రీనివాస్ చాలా కాలం నుంచి కోరుతున్నారు. తెలంగాణలో..ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో మున్నూరు కాపు బలమైన సామాజిక వర్గం కావడంతో..తమ వర్గానికి క్యాబినెట్ లో ప్రాతినిధ్యం కల్పించాలని..ఆ వర్గం నేతలు కూడా పార్టీ పెద్దలను డిమాండ్ చేస్తున్నారు. అలాగే బీర్ల అయిలయ్య కూడా యాదవ సామాజిక వర్గం నుంచి తనకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నారు.

## కన్నీరు పెడుతున్న మంజీరమ్మ

మెదక్, మార్చి 21, సంగారెడ్డి జిల్లాలో మంజీరమ్మ కన్నీరు పెడుతోంది .ఒకప్పుడు జీవకళతో ఉట్టిపడిన నది, ఇప్పుడు పారిశ్రామిక వ్యర్థాలతో విషతుల్యంగా మారింది. ముఖ్యంగా నక్కవాగు ద్వారా వస్తున్న రసాయన జలాలు మంజీర నదిని మృత్యుకూపంగా మారుస్తున్నాయి. హత్నూర మండలం పల్పనూరు, ఫసల్వాడి, గౌడిచర్ల పరిసరాల్లో వేల సంఖ్యలో చేపలు మృత్యువాత పడటం కలకలం రేపుతోంది. వేల సంఖ్యలో చేపల మృతితో మత్స్యకారులు లబోదిబోమంటున్నారు.సంగారెడ్డి జిల్లా మత్స్యకారుల బతుకు చిత్రం ఛిన్నాభిన్నమవుతోంది. నక్కవాగు రూపంలో వస్తున్న పారిశ్రామిక వ్యర్థాలు మంజీర నదిని కలుషితం చేస్తున్నాయి. పారిశ్రామిక వాడల నుండి వెలువడే రసాయన జలాలను నేరుగా వాగులోకి వదలడంతో, ఆ విషతుల్యమైన నీరు మంజీరలో కలిసి మత్స్య సంపదను హరించివేస్తోంది. నేడు చేపల వేటకు వెళ్లిన పల్పనూరు, ఫసల్వాడి, గౌడిచర్ల గ్రామస్థులకు నదిలో కుప్పలు తెప్పలుగా పడి ఉన్న మృత చేపలు దర్శనమిచ్చాయి..గతంలోనూ ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయి. చేపలు చనిపోయిన ప్రతిసారీ అధికారులు వస్తారు, నమూనాలు సేకరిస్తారు. కానీ యాక్షన్ మాత్రం శూన్యమని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కవాగు పరిసర గ్రామాల ప్రజలు ఈ నీటిని తాగలేక, వాడలేక నానా అవస్థలు పడుతున్నారు. కంపెనీల యాజమాన్యాలు లాభాల కోసం చూస్తూ, వ్యర్థాలను శుద్ధి చేయకుండానే నదిలోకి వదులుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్న ఈ కాలుష్య కోరల నుండి మంజీరను కాపాడేవారే లేరా అని ప్రశ్నిస్తున్నారు.

## సూపర్ గేమ్ ఛేంజర్‌గా రీజనల్ రింగ్ రోడ్

హైదరాబాద్, మార్చి 21, హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం పనులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. 161.5 కిలోమీటర్ల మేర ఆరు వరుసల రహదారిపై ఏఐ కెమెరాలు, అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇవి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించడమే కాకుండా, ప్రమాదాల సమయంలో తక్షణ వైద్య సహాయం అందేలా పోలీసు, రవాణా శాఖలను అప్రమత్తం చేస్తుంది.తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. సగం తెలంగాణ జిల్లాలను కవర్ చేస్తూ సూపర్ గేమ్ ఛేంజర్‌గా ఈ ప్రాజెక్టును చేపట్టింది. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా ఈ రహదారిని నిర్మిస్తుండగా.. ఇప్పటికే ఉత్తర భాగం పనులకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. కేంద్రం జాతీయ నంబర్‌ను కూడా కేటాయించి పనుల కోసం టెండర్లు ఆహ్వానించింది. ఇక ఉత్తర భాగం పనులపై కీలక అప్డేట్ వచ్చింది. ఏఐ టెక్నాలజీతో ఈ భాగం పనులు చేపట్టాలని సర్కార్ భావిస్తోంది.ఇప్పటికే ఖమ్మం-దేవరపల్లి మధ్య నిర్మించిన యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు ఏఐ ఆధారిత అధునాతన సాంకేతికతను ఉపయోగించారు. ఈ క్రమంలో తెలంగాణలో ప్రారంభించనున్న కొత్త ఎన్‌హెచ్ఏఐ రహదారులకు ఇదే తరహా టెక్నాలజీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతోంది. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనుల్లో ఈ టెక్నాలజీ వినియోగించడంపై కేంద్రం ఫోకస్ సారించింది. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తంగడ్‌పల్లి వరకు 161.5 కిలోమీటర్ల ఆరు వరుసలతో ఈ రహదారి నిర్మిస్తున్నారు. ఈ రహదారి వెంట ఏఐ ఆధారిత సాంకేతికతను వినియోగించడానికి ఎన్‌హెచ్ఏఐ తాజాగా ఏర్పాట్లు చేస్తోంది. దాంతో పాటుగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 4నుంచి 6 వరుసలుగా మార్చడానికి ఇప్పటికే డీపీఆర్ సమర్పించారు. ఇందులో మొత్తం 232 కిలోమీటర్ల పొడవున సాంకేతికతను ఉపయోగించాలని డిసైడ్ అయ్యారు.ఇందులో భాగంగా అడ్వాన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా తెలంగాణ, ఏపీలోని పోలీసు, రవాణా శాఖలతో రోడ్డు భద్రతను అనుసంధానం చేస్తారు. హైదరాబాద్-నాగ్‌పూర్ మార్గంలోనూ కొత్త టెక్నాలజీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణ పరిధిలో ఈ రహదారి మొత్తం 251 కిలోమీటర్ల మేర ఉండగా పూర్తిస్థాయిలో కొత్త సాంకేతిక పరిజ్ఞానం తీసుకురానున్నారు.

# టీజేపీకి లైన్ క్లియర్

హైదరాబాద్, మార్చి 21, తెలంగాణ రాజకీయాల్లో గత దశాబ్ద కాలంగా కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఇప్పుడు సరికొత్త అధ్యాయానికి తెరలేపారు. 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో ఆమె కొత్త రాజకీయ పార్టీని స్థాపించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు పార్టీ నమోదు ప్రక్రియను కవిత ప్రారంభించారు. సాధారణంగా రాజకీయ పార్టీల నమోదు ప్రక్రియ కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలో సాగుతుంది. అయితే, తన దరఖాస్తుపై ఈసీఐ వేగంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతూ కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడం ప్రాధాన్యత సంతరించుకుంది.జనవరి 23న 'తెలంగాణ ప్రజా జాగృతి' పార్టీ నమోదు కోసం ఈసీఐకి దరఖాస్తు చేశారు కవిత. ఫిబ్రవరి 23న దరఖాస్తులో సాంకేతిక లోపాలు ఉన్నాయంటూ ఈసీఐ తిరుగు టపా పంపింది. మార్చి 19న ఢిల్లీ హైకోర్టులో ఈ పిటిషన్‌పై కీలక విచారణ జరగనుంది. ఈ న్యాయపోరాటం ద్వారా పార్టీని సాధ్యమైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కవిత భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.గతంలో 'తెలంగాణ జాగృతి' అనే సాంస్కృతిక సంస్థ ద్వారా బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేయడంలో కవిత విజయవంతమయ్యారు. ఇప్పుడు దాదాపు అదే పేరును రాజకీయ పార్టీగా మార్చడం వెనుక సెంటిమెంట్, బ్రాండ్ వాల్యూ రెండూ ఉన్నాయి. తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి ప్రాతిపదికన తన రాజకీయ భవిష్యత్తును పునర్నిర్మించుకోవాలనేది ఆమె ఆలోచనగా కనిపిస్తోంది.పార్టీ నమోదు విషయంలో ఈసీఐ లేవనెత్తిన లోపాలు ఇప్పుడు ప్రధాన అడ్డంకిగా మారాయి. రాజకీయ పార్టీ నమోదుకు ఉండాల్సిన నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయి. నిధుల సమీకరణ, పార్టీ రాజ్యాంగం, సభ్యత్వ వివరాల్లో స్పష్టత ఉండాలి. హైకోర్టు ఈ విషయంలో ఈసీఐకి ఎలాంటి దిశానిర్దేశం చేస్తుందనేది పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది.బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్, కేటీఆర్ నీడలో కాకుండా, తనకంటూ ఒక ప్రత్యేక రాజకీయ వేదిక ఉండాలని ఆమె ఆశిస్తున్నారు. మహిళా సాధికారత, తెలంగాణ హక్కులే ప్రధాన ఎజెండాగా ఈ పార్టీ పనిచేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆమె ఎదుర్కొంటున్న లిక్కర్ స్కామ్ కేసుల నేపథ్యంలో, రాజకీయంగా యాక్టివ్‌గా ఉండటం ద్వారా ఆ ఆరోపణలను ఎదుర్కోవాలని ఆమె యోచిస్తున్నారు. జాగృతి సంస్థకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నెట్‌వర్క్‌ను నేరుగా రాజకీయ శక్తిగా మార్చడం ఈ పార్టీ ఉద్దేశ్యం'తెలంగాణ ప్రజా జాగృతి' ఆవిర్భావం తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయవచ్చు. యితే సాంకేతిక లోపాలను సవరించుకోకుండా.. కవిత కోర్టుకు వెళ్లడం ఏమిటన్న విస్మయం వ్యక్తమవుతోంది. ఆ సాంకేతిక లోపాలు పరిష్కరించలేనివి అయితే తప్ప ఇలా చేయరని.. భావిస్తున్నారు. కవిత ఇప్పుడు ఆ సాంకేతిక సమస్యలను పరిష్కరించుకుంటే తప్ప.. రిజిస్ట్రేషన్ పూర్తి కాదు. ఎలాగోలా నెల రోజుల్లో పూర్తి చేసి తన పార్టీని ప్రకటించాలని కవిత ప్రయత్నిస్తున్నారు.కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌కు ఇది అనుబంధ శక్తిగా మారుతుందా లేదా కవిత స్వతంత్ర గళాన్ని వినిపిస్తారా అనేది వేచి చూడాలి. ప్రస్తుతానికి ఢిల్లీ హైకోర్టు ఇచ్చే తీర్పు ఈ కొత్త పార్టీ ప్రస్థానానికి పునాది కానుంది.

# రేవంత్ వ్యూహాల ముందు...
# కేటీఆర్ ఆత్మరక్షణ



హైదరాబాద్, మార్చి 21, తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చ, అధికార కాంగ్రెస్ , ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఒక రసవత్తర యుద్ధానికి వేదికైంది. అయితే, ఈ పోరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడుతూ బీఆర్ఎస్ శ్రేణులను ఆత్మరక్షణలో పడేశారు. ముఖ్యంగా కేటీఆర్ వంటి వారు ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డిని ధీటుగా ఎదుర్కోవడంలో బీఆర్ఎస్ విఫలమైంది. రేవంత్ రెడ్డి అటు రాజకీయ విమర్శలతో పాటు, ఇటు పాలనాపరమైన అంశాలను కూడా ప్రస్తావిస్తూ గులాబీ పార్టీని ఇరకాటంలో పెట్టారు.ఈ చర్చలో కేటీఆర్ ప్రసంగం అంతా పాత ఆరోపణల చుట్టూనే తిరిగింది. ఆరు గ్యారెంటీల అమలు, రుణమాఫీ వంటి అంశాలపై ఆయన చేసిన విమర్శలను మంత్రులు అప్పటికప్పుడు తిప్పికొట్టారు. ముగిసిన అధ్యాయం లాంటి అంశాలను మళ్ళీ మళ్ళీ ప్రస్తావించడం వల్ల ప్రజల్లోకి వెళ్లాల్సిన గట్టి సందేశం పలచబారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు, రేవంత్ రెడ్డి అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని లోపాలను ఎండగడుతూనే, తమ ప్రభుత్వం భవిష్యత్తులో చేయబోయే పనులపై తెలంగాణ రైజింగ్-2047 వంటి విజన్ డాక్యుమెంట్లను ప్రస్తావించి సభను తన వైపు తిప్పుకున్నారు.ముఖ్యంగా మూసీ పునరుజ్జీవనంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను రేవంత్ రెడ్డి అత్యంత చాకచక్యంగా తిప్పికొట్టారు. గతంలో కేసీఆర్, కేటీఆర్ మూసీ నదిపై చేసిన వ్యాఖ్యల తాలూకు వీడియోలను సభలో ప్రదర్శించి, వారి ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో కూల్చాలని అప్పుడు చెప్పింది మీరు కాదా అని రేవంత్ ప్రశ్నించినప్పుడు, బీఆర్ఎస్ సభ్యుల దగ్గర సరైన సమాధానం లేకపోయింది. కేటీఆర్ కేవలం సోషల్ మీడియా వేదికగా చేసే విమర్శలను సభలోనూ పునరావృతం చేయడం వల్ల, రేవంత్ వేసిన ప్రత్యూహాల ముందు అవి నిలబడలేకపోయాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఎప్పటిలాగే తక్కువ అంచనా వేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కేవలం వాక్చాతుర్యంతోనే కాకుండా, గణాంకాలు పాత రికార్డులతో సిద్ధమై రావడంతో బీఆర్ఎస్ శిబిరంలో గందరగోళం నెలకొంది. పైగా, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ సభకు హాజరు కాకపోవడాన్ని రేవంత్ తీవ్రంగా తప్పుబట్టారు. రూ. 1.06 కోట్ల జీతభత్యాలు తీసుకుంటూ సభకు రాకపోవడంపై ఆయన చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారాయి.రాజకీయంగా రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి, మరోసారి గెలిచి చూపిస్తాం అని విసిరిన సవాల్ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. అసెంబ్లీలో చర్చా సమయం ఎక్కువ తీసుకున్నప్పటికీ, ప్రజలకు కనెక్ట్ అయ్యేలా మాట్లాడటంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారు. కానీ, బీఆర్ఎస్ తరపున మాట్లాడిన నాయకులు కేవలం పాత చింతకాయ పచ్చడి లాంటి విమర్శలకే పరిమితం కావడంతో, అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డిని కట్టడి చేసే అవకాశం చేజారిపోయింది. రాబోయే రోజుల్లో అయినా కేటీఆర్ తన వ్యూహాన్ని మార్చుకోకపోతే, అసెంబ్లీలో రేవంత్ రెడ్డిని ఢీకొట్టడం కష్టమేనని స్పష్టమవుతోంది.

# రద్దు యోచనలేదు
# క్లారిటీ ఇచ్చిన విద్యాకమిషన్

హైదరాబాద్, మార్చి 21, తెలంగాణ విద్యావ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోబోతున్నాయనే వార్తలు గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా 2026-27 విద్యా సంవత్సరం నుండి పదో తరగతి బోర్డు పరీక్షలు రద్దు కానున్నాయన్న ప్రచారంపై విద్యాశాఖ కమిషన్ తాజాగా కీలక వివరణ ఇచ్చింది. పదో తరగతి పరీక్షల రద్దుపై వస్తున్న వార్తలను తెలంగాణ విద్యాశాఖ కమిషన్ ఓఎస్డీ డాక్టర్ జీనత్ ఖండించారు. తాము ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పదో తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేయాలని ఎక్కడా సిఫార్సు చేయలేదని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం విడివిడిగా ఉన్న ఎస్ఎస్‌సీ బోర్డును, ఇంటర్మీడియట్ బోర్డును విలీనం చేయాలని ప్రతిపాదించారు. కేవలం 11వ తరగతి పబ్లిక్ పరీక్షలను మాత్రమే రద్దు చేయాలని సూచించినట్లు ఆమె తెలిపారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందకుండా కచ్చితమైన సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ఆమె విజ్ఞప్తి చేశారుమరోవైపు సీఎం రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థలో సమూల మార్పుల అవసరాన్ని నొక్కి చెప్పారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా +2 విధానాన్ని రాష్ట్రంలోనూ బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో విద్యా సంస్కరణలపై ఏర్పాటు చేసిన కమిటీ అధ్యయనం కొనసాగుతోందని, కమిషన్ ఇచ్చేది తుది నివేదిక కాదని ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తెలంగాణ విద్యా రంగాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం తెలిపారు.మార్చి 20న అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సంక్షేమ, అభివృద్ధి బడ్జెట్‌గా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఇదే క్రమంలో విపక్షాలపై ఆయన ఘాటైన విమర్శలు చేశారు. బడ్జెట్‌ను నిరసిస్తూ చెవిలో పూలు పెట్టుకుని అసెంబ్లీ నుండి బయటకు వచ్చిన బీఆర్ఎస్ నేతల తీరును ఆయన ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ వ్యవహారశైలిపై, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై సీఎం తనదైన శైలిలో సెటైర్లు వేశారు.ప్రస్తుతానికి పదో తరగతి బోర్డు పరీక్షల రద్దుపై అధికారికంగా ఎటువంటి జీవో వెలువడలేదు. విద్యాశాఖ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోనుంది. విద్యార్థులు తమ విద్యా ప్రణాళికను యథావిధిగా కొనసాగించాల్సి ఉంటుంది.

# భార్య చనిపోయిందని ఎస్ఐ సూసైడ్



కరీంనగర్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ యాదవ్ జమ్మికుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈనెల 17న ఆయన భార్య దివ్య కడుపునొప్పి భరించలేక గన్నేరు పప్పు తిని ఆత్మహత్య చేసుకోగా, మనస్తాపానికి గురైన ఎస్సై సైతం ప్రాణాలు తీసుకున్నారు. వరుస మరణాలతో ఇద్దరు చిన్న పిల్లలు అనాథలయ్యారు. మృతదేహాన్ని జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు.

# పాలిటిక్స్ లోకి నారా రోహిత్...



తిరుపతి,మార్చి 21, తెలుగుదేశం పార్టీ అంటే ముందుగా గుర్తొచ్చే పేర్లు నందమూరి, నారా కుటుంబాల వారివి. తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకు రాగలిగారు నందమూరి తారక రామారావు. అయితే చంద్రబాబు ఆ పార్టీకి సుదీర్ఘకాలం అధ్యక్షుడిగాను వ్యవహరించారు. నాలుగు దశాబ్దాల పాటు ఆ పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబు పాత్ర మరువరానిది. అయితే ఇప్పుడు ఆ పార్టీకి భవిష్యత్తు నాయకుడు లోకేష్ అనడంలో సందేహం లేదు. తనను తాను ప్రూవ్ చేసుకొని ముందుకు సాగుతున్నారు లోకేష్. తెలుగుదేశం పార్టీని అనధికారిక అధ్యక్షుడిగా కొనసాగుతూ.. పార్టీని సమన్వయం చేసుకోవడమే కాదు బలోపేతం చేయడంలో లోకేష్ ముందుంటున్నారు. అదే సమయంలో నందమూరి కుటుంబం నుంచి బాలకృష్ణ తెలుగుదేశం పార్టీలో యాక్టివ్ గా ఉన్నారు. అయితే ఇప్పుడు నారా కుటుంబం నుంచి మరో యువ నేత రంగంలోకి వస్తారని ప్రచారం నడుస్తోంది. సినీ నటుడు నారా రోహిత్ పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని ప్రచారం జోరుగా సాగుతోంది. అందుకు బలం చేకూరుస్తూ ఆయన సైతం ఫుల్ క్లారిటీ ఇచ్చారు.చంద్రబాబు నాయుడుసోదరుడిగా రామ్మూర్తి నాయుడు ఉండేవారు. ఆయన ఒకసారి చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా కూడా గెలిచారు. చాలా రోజులపాటు అనారోగ్యంతో బాధపడుతూ గత ఏడాది చనిపోయారు రామ్మూర్తి నాయుడు. ఆయన కుమారుడే నారా రోహిత్. తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నారు. అయితే ఇంతవరకు ఆయనకు సినిమా రంగంలో సరైన బ్రేక్ తగలలేదు. మొన్ననే వివాహం చేసుకొని ఒక ఇంటి వాడు అయ్యాడు. అయితే తనకు రాజకీయ ఆసక్తి ఉందని తాజాగా వెల్లడించాడు. నారా రామ్మూర్తి నాయుడు జయంతి వేడుకలు ఆయన సొంత గ్రామం నారావారి పల్లెలో జరిగాయి. తండ్రికి నివాళులు అర్పించేందుకు నారా రోహిత్ వెళ్లారు. పొలిటికల్ ఎంట్రీ ఎప్పుడు ఉంటుందా అని మీడియా ప్రతినిధులు అడిగితే.. కచ్చితంగా ఉంటుందని ఆయన చెప్పారు. తనకు రాజకీయాలు అంటే ఇష్టంగా పేర్కొన్నారు. సరైన సమయంలో పొలిటికల్ ఎంట్రీ ఇస్తానని కూడా చెప్పుకొచ్చారు.నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యానికి గురికావడంతో నారా రోహిత్ బాధ్యతలను ఎక్కువగా చంద్రబాబు చూసుకున్నారు. ఆయన పొలిటికల్ గా బిజీగా ఉండడంతో పెద్దమ్మ భువనేశ్వరి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మొన్న రోహిత్ వివాహంలో కూడా భువనేశ్వరి అన్ని తానై వ్యవహరించారు. పెదనాన్న చంద్రబాబు, సోదరుడు లోకేష్ తో రోహిత్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో టిడిపి కూటమికి మద్దతుగా రోహిత్ ప్రచారం కూడా చేశారు. లోకేష్ తెలుగుదేశం పార్టీ నాయకత్వ బాధ్యతలు తీసుకుంటే కుటుంబ పరంగా ఆయనకు మద్దతు అవసరం. అందుకే నారా రోహిత్ పొలిటికల్ ఎంట్రీ కి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఆయన చంద్రగిరి నుంచి బరిలో దిగుతారని నారా అభిమానులు భావిస్తున్నారు. అయితే ప్రత్యక్ష ఎన్నికల్లోనే కాకుండా పార్టీ పరంగా కూడా నారా రోహిత్ సేవలను టిడిపి నాయకత్వం తీసుకునే ఛాన్స్ కనిపిస్తోంది. పెదనాన్న చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మరుక్షణం టిడిపిలో యాక్టివ్ అయ్యేందుకు నారా రోహిత్ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# అన్నాఅలా... తమ్ముడు ఇలా...

నల్గొండ, మార్చి 21, కోమటిరెడ్డి బ్రదర్స్. తెలంగాణ పాలిటిక్స్‌లో ఇదో ట్యాగ్ లైన్. అందుకు తగ్గట్లు వారు కూడా ఓ బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. కానీ ఆ అన్నదమ్ముళ్ల తీరే సమ్‌థింగ్ డిఫరెంట్. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు. వెంకట్‌రెడ్డి ఆల్రెడీ మంత్రిగా ఉన్నారు. ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ శాఖలు నిర్వహిస్తున్నారు. రాజగోపాల్‌రెడ్డి అమాత్య యోగం దక్కట్లేదన్న అసంతృప్తితో రగిలిపోతున్నారు. సీఎం రేవంత్ టార్గెట్‌గా బాణాలు ఎక్కుపెడుతున్నారు. ఈ క్రమంలో ఆ బ్రదర్స్ రూటు సెపరేటు అయిపోయింది. వెంకట్‌రెడ్డి సీఎం రేవంత్‌కు పాజిటివ్ వాయిస్ వినిపిస్తూనే అప్పుడప్పుడు ట్విస్టులు ఇస్తున్నారు. ఇక రాజగోపాల్‌రెడ్డి మాత్రం మంత్రి పదవి దక్కే వరకు తగ్గేదేలే అన్నట్లుగా అసంతృప్తి సెగ రాజేస్తున్నారు. దీంతో ఈ ఇద్దరు బ్రదర్స్ తీరు కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్‌కు కంట్లో నలుసులా..కొరకరాని కొయ్యలా తయారైందట.కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా ఉండి..సినిమా అవార్డుల ప్రదానోత్సవానికి దుమ్మా కొట్టడం హాట్ టాపిక్‌గా మారింది. గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్‌లో కోమటిరెడ్డి కనిపించకపోవడం చర్చనీయాంశం అవుతోంది. కోమటిరెడ్డి తన శాఖను గాలికి వదిలేసి..లేనిపోని ఇష్యూల జోలికి వెళ్తున్నారన్న గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. అసలు తన శాఖలో జరిగే వ్యవహారాలు తనకు తెలియదన్నట్లుగా అప్పుడప్పుడు స్టేట్‌మెంట్లు ఇస్తూ చర్చకు దారి తీస్తున్నారాయన.సినిమా టికెట్ల రేట్ల పెంపుతో తనకు సంబంధం లేదని ఓసారి..ఇక నుంచి ఏ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు ఉండదని మరోసారి పొంతన లేని వ్యాఖ్యలు చేసిన ఆయన ఇప్పుడు ఇంకో ట్విస్ట్ ఇచ్చారు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా ఉండి..ఏకంగా గద్దర్ అవార్డుల ప్రదానోత్సవానికి హాజరు కాలేదు. అయితే బిజీగా ఉండటం వల్లే రాలేదా? లేక వెంకట్‌రెడ్డి అసంతృప్తిగా ఉన్నారా? అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఇంతకంటే రెండ్రోజుల ముందే జగ్గారెడ్డిని పీసీసీ చీఫ్‌గా చేయాలని ఓ గత్తర లేపారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. జగ్గారెడ్డి మరో పీజేఆర్ అని..ఆయన లాంటి మాస్ లీడర్‌ను టీపీసీసీ చీఫ్‌గా నియమిస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు వస్తాయంటూ చర్చకు తెరలేపారు. దీంతో వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్‌లోని బీసీ నేతల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోందట.ఇక ఇప్పటికే మంత్రి పదవి విషయంలో అన్నదమ్ముళ్ల మధ్య కోల్డ్ వార్ నడుస్తుందని అంటుంటారు. వెంకట్‌రెడ్డిని తప్పిస్తే తప్ప రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదన్న అభిప్రాయంలో అధిష్టానం ఉందంటున్నారు. అయితే వెంకట్‌రెడ్డే మంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నారట రేవంత్. రాజగోపాల్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకునేందుకు ఆసక్తి చూపట్లేదట. ఇదే రాజగోపాల్‌రెడ్డి ఫ్రస్టేషన్‌కు కారణమంటున్నారు. ఈ క్రమంలోనే అన్నదో దారి అయితే..తమ్ముడిది మరో దారి అన్నట్లుగా మారిపోయిందని అంటున్నారు.ట్రిపుల్ ఆర్ రోడ్డు విషయంలో నిర్వాసితుల పక్షాన రాజగోపాల్‌రెడ్డి వాయిస్ వినిపిస్తే..రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి చేయడం తన టార్గెట్ అంటూ చెప్పుకుంటూ వస్తున్నారు వెంకట్‌రెడ్డి. ట్రిపుల్ ఆర్ కోసం భూసేకరణ త్వరగా పూర్తి చేయాలంటూ అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నారాయన. ఇక నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత నియామకంపై వెంకట్‌రెడ్డి సుర్రుబుర్రులాడితే..రాజగోపాల్‌రెడ్డి కైలాష్ నేతకు పగ్గాలు అప్పజెప్పడాన్ని స్వాగతించారు. ఇక సీఎం రేవంతే ఇంకో పదేళ్లు సీఎంగా ఉండాలని ఆకాంక్షిస్తూ..దేవుడ్ని కోరుకున్నాని వెంకట్‌రెడ్డి చెప్తే..తానే సీఎం అని రేవంత్ ఎలా చెప్పుకుంటారంటూ అటాక్ చేశారు రాజగోపాల్‌రెడ్డి. తనకు మంత్రి పదవి ఇవ్వట్లేదన్న అసంతృప్తితో పలువురు ఎమ్మెల్యేలతో రాజగోపాల్‌రెడ్డి డిన్నర్ మీటింగ్ నిర్వహించారన్న టాక్ కూడా అధికార పార్టీని కలవరపెడుతోంది.ఇలా ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా.. చెరో తీరు స్పందిస్తూ అన్నదమ్ముళ్లు సీఎం రేవంత్‌కు కొరకరాని కొయ్యలా మారారాన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కరువమంటే కప్పుకు కోపం.. విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా..కోమటిరెడ్డి బ్రదర్స్ ఎవరి మాట వినే పరిస్థితి లేదట. పైగా తీరు మార్చుకోమని చెప్పే సాహసం కూడా ఎవరూ చేయట్లేదట. దీంతో వాళ్లిద్దరి తీరుతో సీఎం రేవంత్ విసిగిపోయారని ఇన్ సైడ్ టాక్. వెంకట్‌రెడ్డి వ్యవహార శైలి మారేదెప్పుడో? రాజగోపాల్‌రెడ్డి అసంతృప్తి చల్లారేదెప్పుడో చూడాలి.

## విజయ్ పార్టీకి వరుస కష్టాలు...
## ఖర్చుల భారంతో అభ్యర్థుల ఆందోళన
## పోటీకి దూరమవుతున్న నేతలు

చెన్నై, మార్చి 21, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం పార్టీలో అంతర్గత సంక్షోభం నెలకొన్నట్లు తెలుస్తోంది. భారీ ఆశలతో రాజకీయాల్లోకి వచ్చిన విజయ్‌కు పొత్తులు కుదరకపోవడం, ఎన్నికల ఖర్చుల భారం అభ్యర్థులపైనే పడటంతో టికెట్లు ఆశించిన నేతలు ఇప్పుడు పోటీకి వెనకాడుతున్నట్లు సమాచారం.పార్టీ పెట్టిన మొదట్లో విక్రవాండిలో జరిగిన భారీ బహిరంగ సభలో విజయ్ ఇతర పార్టీలకు పొత్తుల కోసం పిలుపునిచ్చారు. తొలుత ప్రధాన ప్రతిపక్షం అన్నాడిఎంకె తో చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. అయితే, విజయ్ ఏకంగా 100 సీట్లు కావాలని, రెండున్నర ఏళ్లు ముఖ్యమంత్రి పదవిని పంచుకోవాలని డిమాండ్ చేయడంతో అన్నాడిఎంకె వెనక్కి తగ్గి బీజేపీ వైపు మొగ్గు చూపింది. అటు విదుతలై చిరుతైగళ్ కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వంటి పార్టీలు కూడా డిఎంకె కూటమిని వీడకపోవడంతో విజయ్ చివరకు ఒంటరిగానే బరిలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది.తొలుత పార్టీ టికెట్ల కోసం 10 వేల మందికి పైగా ఉత్సాహంగా అప్లికేషన్లు తీసుకున్నప్పటికీ, దరఖాస్తులను తిరిగి సమర్పించిన వారి సంఖ్య చాలా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం పార్టీ అధిష్టానం విధించిన కఠిన నిబంధనలేనని సమాచారం. సీటు ఖరారు కావాలంటే పార్టీకి రూ. 1 కోటి చెల్లించాలని అధిష్టానం ఆదేశించినట్లు చెబుతున్నారు. ప్రచారానికి అదనంగా మరో రూ. 2 కోట్లు అభ్యర్థులే సమకూర్చుకోవాలని స్పష్టం చేయడంతో ఆశావహులు షాక్‌కు గురవుతున్నారు.మొదటి విడత ఇంటర్వ్యూలలో సుమారు 300 మంది ఉత్సాహం చూపినప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులను చూసి చాలామంది వెనకడుగు వేస్తున్నారు. పొత్తులు ఉంటే ఎంతో కొంత నిధులు సమకూరేవి, కానీ ఒంటరిగా అంత భారీ మొత్తం వెచ్చించి ఓడిపోతే పరిస్థితి ఏంటి? అని పార్టీ నేతలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. దీంతో అభ్యర్థులను వెతుక్కోవాల్సిన పరిస్థితి విజయ్‌కు ఏర్పడిందిఎన్నికలకు కేవలం నెల రోజులు మాత్రమే సమయం ఉన్న తరుణంలో, నేతలను ఎలా ఒప్పించాలి? అభ్యర్థుల ఎంపికను ఎలా పూర్తి చేయాలి? అనే అంశంపై విజయ్ మల్లగుల్లాలు పడుతున్నారు. సొంతంగా నిధులు సమకూర్చలేని పక్షంలో, ధనిక వర్గాలకు లేదా బలమైన స్థానిక నేతలకు మాత్రమే టికెట్లు కేటాయించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో అభ్యర్థుల ప్రకటనపై విజయ్ తీసుకునే నిర్ణయం ఆ పార్టీ భవిష్యత్తును నిర్ణయించనుంది.

## ముస్లీంలకు అండగా కూటమి ప్రభుత్వం

తరుపతి ముస్లింలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. రంజాన్ సందర్భంగా ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రార్థనలు జరిపారు. ఆధ్యాత్మిక క్రమశిక్షణతో పాటు ఆత్మపరిశీలకు చోటు ఇవ్వడమే కాకుండా దేవునికి దగ్గరయ్యే సమయంగా రంజాన్ మాసం నిలుస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకులు రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## టిక్కెట్ లేని ప్రయాణికుల నుంచి రూ.223 కోట్ల వసూళ్లు

హైదరాబాద్, మార్చి 21, దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో టికెట్ తనిఖీ ప్రక్రియలో రూ. 223.60 కోట్ల రికార్డు ఆదాయాన్ని రాబట్టినట్లు రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రైల్వే బోర్డు నిర్దేశించిన రూ . 221.08 కోట్ల లక్ష్యాన్ని, సంవత్సరం ముగియడానికి 14 రోజుల ముందే ఈ జోన్ అధిగమించింది. ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా టికెట్ తనిఖీ ద్వారా వచ్చిన అత్యధిక ఆదాయం ఇదే కావడం విశేషం. ఇంతకు ముందు 2023-24 సంవత్సరం లో రూ . 220.81 కోట్ల ఆదాయం వచ్చింది.టికెట్ లేని ప్రయాణం, ముందుగా బుక్ చేయని లగేజీ మొదలైన వాటిపై నమోదైన కేసుల ద్వారా ఈ ఆదాయం ఆర్జించినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ జోన్ ప్రస్తుత సంవత్సరంలో, 2025 అక్టోబర్ 18 న ఒకే రోజులో టికెట్ తనిఖీ ద్వారా రూ . 1.85 కోట్ల రికార్డు ఆదాయాన్ని ఆర్జించింది. రైల్వేలలో టిక్కెట్ల తనిఖీ అనేది, టిక్కెట్టు లేని, సరైన ఆధారాలు లేకుండా చేసే ప్రయాణాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది అలవాటుగా ప్రతినిత్యం టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసేవారిని నిరోధిస్తూ, బుకింగ్ విండోల ద్వారా టిక్కెట్ల అమ్మకాలు పెరగడానికి దోహదపడుతుంది.రైలు ప్రయాణంలో అధీకృత టిక్కెట్ లేదా ప్రయాణ పత్రం కలిగి ఉండటం ప్రాముఖ్యత గురించి సాధారణ ప్రజలలో అవగాహన కల్పించడానికి కూడా ఇది సహాయపడుతుందని రైల్వే అధికారులు తెలిపారు. అంతేకాకుండా టిక్కెట్ల తనిఖీ చెల్లుబాటు అయ్యే టిక్కెట్లతో ప్రయాణించడంలో ఉండే సౌకర్యం గురించి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేయడానికి తోడ్పడుతుంది. ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, టిక్కెట్ల అమ్మకాలను పెంచడానికి, బుకింగ్ విండోతో పాటు, టిక్కెట్ల జారీ కోసం టిక్కెటింగ్ వ్యవస్థలో అనేక డిజిటల్ కార్యక్రమాలు ప్రవేశపెట్టినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ డిజిటల్ కార్యక్రమాలలో రైల్ వన్ యాప్, బుకింగ్ కౌంటర్ల దగ్గర ఏటీవీఎంలు, స్టేషన్లలో క్యూఆర్ కోడ్‌ల టిక్కెట్ కొనుగోలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పేర్కొన్నారు.

# రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
### ఈద్గా ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

జగిత్యాల రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినాన్ని శాంతి, సామరస్య వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లావ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వం నింపాలని ఆకాంక్షించారు.



# బీఎండబ్ల్యూ కారులో మంటలు



సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ వద్ద నిలిపి ఉన్న బీఎండబ్ల్యూ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు ఎగసి పడటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం అందించారు. ఘటనలో కారు ఇంజన్ భాగం పూర్తిగా దగ్ధమైంది . అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలికి చేరుకొని మంటలను అదుపు చేసారు. ఈ ఘటనలో కారులో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది.

# రాష్ట్ర వార్షిక బడ్జెట్లోబ్రహ్మణులకు ప్రభుత్వం తీరని అన్యాయం

### బ్రహ్మణ పరిషత్ కు తక్షణమే ఐదువేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలి
### గోబల్ బ్రహ్మణ్ను వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్




హైదరాబాద్ మార్చ్ 21 రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్లోబహ్మణులకు ప్రభుత్వంతీరని అన్యాయం చేసిందని గోబల్ బ్రహ్మణ్ను వెల్ఫేర్ అసోసియేషన్ గిరిప్రసాద్ శర్మ, రుద్రవీణ బాలసుబ్రహ్మణ్యం ఆరోపించారు. శనివారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మణ పరిషత్ కు తక్షణమే ఐదువేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని, గతంలో ఉన్న బకాయిలను వెంటనే లబ్దిదారుల ఖాతాలోకి జమా చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బ్రహ్మణ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసినప్పటికీ ఒక ఐఏఎస్ ను నియమించలేదని వెంటనే ఐఏఎస్ అధికారిణి నియమించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అధికారిగా కొనసాగిన శైలజ రామయ్య తమ కార్పొరేషన్ సంబందించిన ఒక ప్రకటనను ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏర్పాటు చేసిన ఏ ఒక్క పథకంకు సైతం నిధులు ఇవ్వలేదని వారు మండిపడ్డారు బ్రహ్మణ సామాజిక వర్గంకు చెందిన మంత్రి ఉన్నప్పటికీ ఆయన పూజలు, పునస్కారాలు, సన్మాలు చేసుకోవడానికే పనికి వస్తున్నారనే తప్ప బ్రహ్మణులకు చేసింది ఏమిలేదని ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల బ్రహ్మణ కుటుంబాలు ఉన్నాయని పూజలు, పంచాగలతోనే కాలం వెల్లదీస్తు, ఇతర వర్గాలతో పోటీ పడాలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేసి బ్రహ్మణులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు బ్రహ్మణ కార్పొరేషన్ పేరు ప్రభుత్వానికి నచ్చకపోతే సోనియాగాంధీ బ్రహ్మణ కార్పొరేషన్ పెట్టుకున్న తమకు అభ్యంతరం లేదన్నారు. తమకు ప్రభుత్వంపై తమకు ఏలాంటి ద్వేషం లేదని తమను కాగితాలకే పరిమితంచేయకుండా చూడాలన్నారు. లేని యెడల బ్రహ్మణుల శాపాలకు గురికాకతప్పదని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో అసోసియేష్ ప్రతినిధులు పురుషోత్తంరావు, కోటేశ్వరరావు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు తలసాని రంజాన్ శుభాకాంక్షలు

సికింద్రాబాద్ ముస్లీం సోదరులకు మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సనత్ నగర్ వెల్ఫేర్ గ్రౌండ్ లో ముస్లీం ల సామూహిక ప్రార్ధనలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా ముస్లీం సోదర సోదరీమణులు హాజరయ్యారు. ప్రార్ధనల అనంతరం ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



# కృష్ణా జిల్లాలో దొంగల బీభత్సం? తాడిగడపలో భారీ చోరీ

విజయవాడ కృష్ణా జిల్లా తాడిగడపలోని మేడసాని వారి వీధిలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మేడసాని తాతేశ్వరరావు ఇంటిని లక్ష్యంగా చేసుకుని దుండగులు భారీగా నగదు, బంగారం దోచుకెళ్లారు.ఫంక్షన్ నిమిత్తం కుటుంబంతో కలిసి బెంగళూరుకు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దుండగులు ఇంటి వెనుక కిటికీని కట్ చేసి లోపలికి ప్రవేశించి, అల్మారాలు పగులగొట్టి విలువైన ఆభరణాలు, నగదు అపహరించారు.ఉదయం పనిమనిషి ఇంటికి వచ్చేసరికి వెనుక కిటికీ కట్ చేసి ఉండటం గమనించి వెంటనే యజమానులకు సమాచారం అందించింది. అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.అదే వీధిలోని మేడసాని రమేష్ బాబు ఇంటిలో కూడా దొంగతనానికి ప్రయత్నించిన దుండగులు, ఇంట్లో వారు మేల్కొనడంతో గోడ దూకి పరారయ్యారు. పారిపోయే క్రమంలో సమీపంలోని తమలపాకు తోటలో గిల్టు నగలను పడవేసి వెళ్లినట్లు గుర్తించారు.ఘటన స్థలానికి క్లూస్ టీం చేరుకుని ఆధారాలను సేకరిస్తోంది. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## తిరుమల భక్తులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల వీధుల్లో ఉన్న భక్తులతో మాట్లాడారు. కాన్వాయ్ దిగి కొద్దిసేపు కాలినడకన తిరుగుతూ భక్తుల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. లడ్డూ ప్రసాదం నాణ్యత ఎలా ఉందని భక్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదం నాణ్యత చాలా బాగుందని ముఖ్యమంత్రికి భక్తులు చెప్పారు. దర్శనం వేగంగా జరిగేలా చూడాలని సీఎంను కోరారు. త్వరలో ఏఐ టెక్నాలజీ తో శ్రీవారి దర్శనం త్వరిత గతిన టీటీడీ జరిగేలా చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి వివరించారు. భక్తుల సౌకర్యం కోసమే టీటీడీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

### జియాగూడలో అక్రమ సమోసా తయారీ కేంద్రంపై దాడి
### 5 లక్షల విలువైన అపరిశుభ్ర ఆహార నిల్వలు సీజ్;
### నిందితుడి అరెస్ట్



హైదరాబాద్ సిటీ పోలీస్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన ఊ-ఈయా (హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్), కుల్సుంపురా పోలీసుల సమన్వయంతో జియాగూడలోని ఒక అక్రమ ఆహార తయారీ కేంద్రంపై మెరుపు దాడి చేసి, దానిని సీజ్ చేసింది.ఆపరేషన్ వివరాలు:విశ్వసనీయ సమాచారం మేరకు, 20-03-2026 సాయంత్రం సుమారు 18:00 గంటలకు, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ నేతృత్వంలోని ఊ-ఈయా బృందం, కుల్సుంపురా స్థానిక పోలీసులు మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ (ఈూా) కలిసి జియాగూడలోని ఎస్.బి.ఏ (ాఃం) గార్డెన్ ఎదురుగా ఉన్న ఇంటి నంబర్ 13-4-582/ం/ః/30 ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో సదరు తయారీ కేంద్రం ఎటువంటి ఈూాంఎ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ లేదా ఫైర్ సేఫ్టీ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. నిందితుడు అబ్దుల్ రషీద్ (73 ఏళ్లు) అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో, కుళ్ళిపోయిన గుడ్లు మరియు పదేపదే మరిగించిన నూనెను ఉపయోగిస్తూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా సమోసాలను తయారు చేస్తున్నట్లు తేలింది.

## ప్రాధాన్యం లేనప్పుడు పార్టీలో ఉండటం ఎందుకు: జీవన్ రెడ్డి
## జీవన్ రెడ్డి ఇంటికి వెళ్లి బుజ్జగించిన మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్

హైదరాబాద్ మార్చ్ 21 కాంగ్రెస్ పై అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బిఆర్ఎస్ లోకి జీవన్ రెడ్డి వెళ్తారంటూ ప్రచారం చేశారు. జీవన్ రెడ్డి ఇంటికి మంత్రి శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ వచ్చారు. జీవన్ రెడ్డిని శ్రీధర్ బాబు బుజ్జగించారు. జీవన్ రెడ్డితో గంటకు పైగా మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్ రెడ్డిని కలవడానికి వచ్చామని, జీవన్ రెడ్డితో అనేక అంశాల గురించి చర్చించామని తెలిపారు. జీవన్ రెడ్డి పద్దతిగల నాయకుడిగా 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని కొనియాడారు. పార్టీ కార్యకర్తలు, నాయుకుల మనోభావాలను తెలియజేశారు. జీవన్ రెడ్డి ఆవేదనను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రులతో సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పార్టీ మార్పుపై పట్టు వీడలేదని, ప్రాధాన్యం లేనప్పుడు పార్టీలో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. మంత్రులు పార్టీలో కొనసాగాలని కోరారు. మీకో దండం అంటూ మంత్రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవన్ రెడ్డి ససేమిరా అని..తన నిర్ణయం లో మార్పులేదని, పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని జీవన్ రెడ్డి అన్నారు.

### ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనంలో లోపాల మీద లోపాలు
### లెక్చరర్లు పిల్లల్లా గుంపులు గుంపులుగా కూర్చుని పేపర్లు మూ ల్యాంకనం

హైదరాబాద్ మార్చ్ 21 ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనంలో లోపాల మీద లోపాలు వెలుగు చూస్తున్నాయి. లెక్చరర్లు పిల్లల్లా గుంపులు గుంపులుగా కూర్చుని పేపర్లు మూ ల్యాంకనం చేస్తున్నారు. ఇంటర్ పరీక్షలు ముగియడం తో జవాబుపత్రాల మూల్యాంకనం కొనసాగుతున్న ది. పలు జిల్లాల్లో మూల్యాంకన క్యాంపులు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపుల్లో సరైన వసతుల్లేవు. కనీసం కూర్చునేందుకు బెంచీలు(డ్యూయల్ డెస్క్) కూడా లేవు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మూల్యాంకన క్యాంపులో లెక్చరర్లు అంతా నేలమీదే కూర్చుని పేపర్లు దిద్దుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కొందరు లెక్చరర్లు కారిడార్, బాల్కనీల్లో గోడల మీద పేపర్లు పెట్టి మూల్యాంకనం చేస్తున్న చిత్రాలు సోషల్‌మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. శుక్రవారం కీలకమైన బాటనీ, జువాలజీ, కామర్స్ పేపర్లు వాల్యుయేషన్ చేయించగా అనేక లోపాలు వెలుగుచూశాయి.జవాబు పత్రాల మూల్యాంకనం గందరగోళంగా సాగుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుతో అధికారులు ఆటలు ఆడుకుంటున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. హడావుడిగా వాల్యుయేషన్ చేయిస్తున్నారని, విచ్చలవిడితనానికి పరాకాష్టగా మారిందని అంటున్నారు. ఈ నెల 17 నుంచి అన్ని క్యాంపుల్లో 30 పేపర్లకు బదులు రోజుకు 45 పేపర్లు ఇస్తున్నారని మండిపడుతున్నారు.మూల్యాంకన కేంద్రాల్లో వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని లెక్చరర్లు ఆరోపిస్తున్నారు. ఈ రోజు ఎంత మంది వస్తారు.. ఎన్ని బెంచీలు, కుర్చీలు అవసరమన్న అంశాలు పరిగణనలోకి తీసుకోకుండా ఏర్పాట్లు చేశారని చెప్తున్నారు.

# శ్రీవారి పాదసన్నిధిలో సీఎం చంద్రబాబు కుటుంబం

**అన్నదానం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళమిచ్చిన సీఎం కుటుంబం**

**ప్రతీ ఏడాది మనవడు దేవాన్ష్ పుట్టిన రోజున ఒక రోజు అన్నప్రసాదానికి విరాళం**

**సామాన్య భక్తునిలా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచే శ్రీవారి దర్శనం చేసుకున్న సీఎం చంద్రబాబు**

**వెంగమాంబ అన్నదాన కాంప్లెక్సులో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించిన సీఎం కుటుంబ సభ్యులు**

**భద్రతను పక్కన పెట్టి భక్తుల వద్దకు నేరుగా వెళ్లిన సీఎం చంద్రబాబు**

**తిరుమలలో సౌకర్యాలపై భక్తులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి**

**లడ్డూలో నాణ్యత మెరుగైందని సీఎం చంద్రబాబుకు చెప్పిన భక్తులు**











తిరుమల, మార్చి 21: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తన మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల విచ్చేసిన సీఎం కుటుంబం, భక్తిశ్రద్ధలతో శ్రీవారిని కొలుచుకున్నారు. ముఖ్యమంత్రి వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, తనయుడు, మంత్రి నారా లోకేష్, మనవడు దేవాన్ష్ ఉన్నారు. దర్శనం అనంతరం టీటీడీ వేద పండితులు సీఎం కుటుంబానికి వేదాశీర్వచనమిచ్చారు. టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సీఎం కుటుంబం ఒక రోజు అన్నదానానికి అయ్యే ఖర్చు రూ.44 లక్షలను అన్నదాన ట్రస్టుకు విరాళంగా అందజేశారు. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది విరాళమిచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం పాటిస్తోంది. దీంట్లో భాగంగా ఇప్పటివరకు 12 సార్లు విరాళమిచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో మహా ద్వారా ప్రవేశం ద్వారా నేరుగా ఆలయంలోకి వెళ్లే వెసులుబాటు ఉన్నప్పటికీ సామాన్య భక్తుని మాదిరిగానే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకున్నారు. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే శ్రీవారి దర్శనం చేసుకుంటున్న సీఎం... ఇప్పటికీ అదే ఆనవాయితీని పాటిస్తున్నారు. ఎప్పటిలా సామాన్య భక్తుని మాదిరిగానే శ్రీవారి పట్ల తనకున్న భక్తిని చాటుకున్నారు.

అన్న ప్రసాదం అందిస్తూ... భక్తుల సౌకర్యాలపై ఆరా తీస్తూ...

శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం నుంచి కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నదాన కాంప్లెక్స్ కు వెళ్లిన సీఎం కుటుంబం, అక్కడ భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల మాడ వీధుల్లో ముఖ్యమంత్రి నడుచుకుంటూ వెళున్న సమయంలో భక్తులు ఆయన్ను చూసి ఉత్సాహంగా పలకరించారు. సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పక్కన పెట్టి మరీ భక్తుల వద్దకు వెళ్లిన సీఎం, వారితో కరచాలనం చేస్తూ ఫోటోలు దిగారు. ఓ భక్తురాలు తన వద్దనున్న కరుంగళి మాలను సీఎంకు బహుకరించారు. దానిని ముఖ్యమంత్రి అప్యాయంగా స్వీకరించారు. లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. లడ్డూ ప్రసాదం చాలా బాగుందని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని భక్తులు కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఇప్పటికే ఏర్పాటు చేశామని, త్వరలోనే ఏఐ టెక్నాలజీ ద్వారా శ్రీవారి దర్శనం మరింత సులభతరం, త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

# భక్తుల నమ్మకాన్ని కాపాడాలి... నాణ్యమైన ప్రసాదాన్ని అందించాలి

**దేశానికే ఆదర్శంగా నిలిచేలా తిరుమలలో ఫుడ్ సేఫ్టీ చర్యలు**

**భారతదేశంలో ఒక ఆలయం కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి హై-టెక్ ల్యాబ్**

**తిరుమలలో రూ.25 కోట్లతో అత్యాధునిక ఫుడ్ అనాలసిస్ ల్యాబ్**

**ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**e-tongue/e-nose వంటి అధునాతన టెక్నాలజీతో రుచి, వాసన పరీక్షలు**







తిరుమల, మార్చి 21:- భక్తుల నమ్మకానికి చిన్నపాటి విఘాతం కూడా కలిగించకూడదని.. వారి నమ్మకాన్ని కాపాడేలా నిరంతరం కృషి చేస్తూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాన్ని, తాగునీటిని అందించేందుకు టెక్నాలజీని వినియోగిస్తూ చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం సూచించారు. కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే కోట్లాది మంది భక్తుల నమ్మకం, విశ్వాసాలను మరింత పెంచేలా... ఆరోగ్య భద్రతే ధ్యేయంగా టీటీడీ మరో చారిత్రాత్మక అడుగు వేసింది. స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ, FSSAI సంయుక్తంగా టీటీడీ సహకారంతో రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వాటర్ - ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించారు. దేశంలోనే ఒక ఆలయం కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్ ఇదే కావడం విశేషమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ల్యాబ్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి ల్యాబ్ లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్ పనితీరు, సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీలో వాడే ముడి పదార్థాల నాణ్యతను ఏ స్థాయిలో విశ్లేషించవచ్చని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కెమికల్, మైక్రోబయాలజీ విభాగాలుగా దీనిని నిర్మించామని, ఇందులో e-tongue, e-nose వంటి అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇవి ఆహార పదార్థాల రుచి, వాసనను డిజిటల్ పద్ధతిలో ఖచ్చితంగా విశ్లేషించగలవని అధికారులు సీఎంకు వివరించారు. 1981లో నీటి పరీక్షల కోసం చిన్నదిగా ప్రారంభమైన ఈ విభాగం, ఇప్పుడు నెలకు 1,000 నుండి 1,500 శాంపిళ్లను విశ్లేషించే స్థాయికి చేరడం పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

కల్తీ నివారణే లక్ష్యం : సీఎం ఆదేశాలు

శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి, ఇతర పదార్థాల కల్తీ నివారణకు తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కల్తీ జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. 2024 నవంబరులో చీఐఐదీ సంస్థ విరాళంగా అందించిన ఆధునిక GC/HPLC యంత్రాల ద్వారా నెయ్యి స్వచ్ఛతను అత్యంత శాస్త్రీయంగా ఇక్కడే నిర్ధారించవచ్చని అధికారులు వెల్లడించారు. 2025 జూలై నుంచి నెయ్యి నాణ్యతపై విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నామని, దీనివల్ల కల్తీకి ఏమాత్రం అవకాశం ఉండదని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ముడి పదార్థాల్లో ఉండగలిగే పురుగు మందుల అవశేషాలు, యాంటీ బయోటిక్స్, లెడ్, ఆర్సినిక్ వంటి హెవీ మెటల్స్ కనుగొనే సామర్థ్యం ఉన్న పరికరాలను కూడా ఈ ల్యాబులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.

తిరుమలలో ల్యాబ్ దేశానికే ఆదర్శం

బ్యాక్టీరియా గుర్తింపు కోసం ప్రత్యేకంగా క్లీన్ రూమ్, ఎయిర్ హ్యాండ్లింగ్ సిస్టమ్ వంటి భద్రతా ప్రమాణాలను చూసి ముఖ్యమంత్రి అభినందించారు. శ్రీవారి ప్రసాదాల పట్ల భక్తులకు ఉన్న అపారమైన నమ్మకాన్ని కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా అధికారులు పని చేయాలని స్పష్టం చేశారు. కేవలం ల్యాబ్ పరీక్షలకే పరిమితం కాకుండా, అన్నప్రసాద కేంద్రాల్లోని వంటశాలల శుభ్రతపై నిరంతర తనిఖీలు నిర్వహించి పరిశుభ్రతను నిర్ధారించాలని ఆదేశించారు. టీటీడీ తీసుకున్న ఈ చర్యలు శ్రీవారి ప్రసాదాల పట్ల మరింత నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. భక్తుల ఆరోగ్య రక్షణకు మాత్రమే కాకుండా, తిరుమలలో చేపట్టిన ఫుడ్ సేఫ్టీ చర్యలు దేశానికే ఒక ఆదర్శంగా నిలుస్తాయని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, టీటీడీ పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ఫుడ్ -- సేఫ్టీ ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లల ఆటల్లాగా ఉందా.. రేవంత్ రెడ్డికి...

# చిన్నప్పటినుండి సరైన గురువు లేడేమో.. మూసీ బాధితురాలు

హైదరాబాద్ మార్చ్ 21 కాంగ్రెస్ సర్కారు మూసీ సుందరీకరణ పేరుతో చేస్తున్న దౌర్జన్యంపై మూసీ బాధితుల నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. తాము ఎంతో కష్టపడి కట్టుకున్న ఇంటిని తొలిగిస్తామంటే ఊరుకునే లేదని స్పష్టం చే?స్తున్నారు. పిల్లలకు ఏం చెప్పాలో అర్థం కావడం లేదంటూ ఓ తల్లి కన్నీరు మున్నీరైంది.మూసీ బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ.. అమ్మా రేపు మన ఇల్లు కూలగొడుతున్నారట కదా.. ఏంటీ మన పరిస్థితి అని అడుగుతుంటే.. ఏం చెప్పాలో అర్థం కావట్లేదు. నేను ఒకరికి ధైర్యం చెప్పాల్సింది పోయి.. నేను ధైర్యం కోల్పోతున్నాను. నాలాంటి పరిస్థితి ఎదుర్కోకండి. తల్లి తర్వాత ఇంకో తల్లిని తీసుకొస్తాను.. నష్టపరిహారం ఇస్తాను అంటే ఒప్పుకుంటారా..? ఈ తల్లి వద్దు నీకు వేరే తల్లిని తీసుకొస్తానంటే ఒప్పుకుంటారా..? కాదు కదా.. ఇది మా ఇల్లు.. కష్టపడి కట్టుకున్న ఇల్లు. డ్రీమ్ హౌస్ అని అంటం. దయచేసి మా కలను చెదర్చకండి.. మాకో విలువ ఉంది.. మమ్మల్ని గుర్తించండి.. ప్రతీ ఒక్కరికి చెప్పేదేంటంటే మమ్మల్ని కూడా ఇక్కడ ఉండనీయండి. ఎలాంటి నష్ట పరిహారం మాకొద్దు. ఇచ్చినా ఏవిధంగా ఇస్తరు..ఝ మా ఇంటిలో మేం ప్రశాంతంగా ఉండానుకుంటున్నాం.. మా జీవితాలతో గేమ్స్ ఆడకండి.. మీకు గేమ్స్ ఇష్టమోమో వేరే విధంగా ఆడుకోండి. దయ చేసి మా జీవితాలు కాపాడండి అంటూఓ మహిళ కన్నీరుమున్నీరైంది.రేవంత్ రెడ్డికి చిన్నప్పటినుండి సరైన గురువు లేడేమో అందుకే ఇలా చేస్తున్నాడు, మా దగ్గరికి రండి మా పిల్లలు చదువు చెప్తారని మండిపడ్డది. ఇలాంటి పనులు చేస్తే మా వాల్యూ కాదు రేవంత్ రెడ్డి వాల్యూ జీరో అవుతుంది. మీ తల్లిని తీసుకెళ్లి ఇంకొక తల్లిని ఇస్తామంటే ఊరుకుంటారా? మా ఇల్లు కూడా మాకు తల్లితో సమానమే.. దయచేసి మా జీవితాలతో ఆడుకోకండి ఇదేమన్న చాక్లెట్ ఆ లేక బిస్కెట్ ఆ అడగగానే ఇవ్వడానికి..కష్టపడి కట్టుకున్న ఇల్లు అని హెచ్చరించింది.ఒకరు వచ్చి హైదరాబాద్ సింగపూర్ చేస్తా అంటారు.. ఇంకొకరు మీ ఇల్లు కూలగొట్టి సుందరీకరణ చేస్తా అంటారు.. చిన్న పిల్లల ఆటల్లాగా ఉందా? రేవంత్ రెడ్డి తెలంగాణ ఎకానమీ పెంచుతా అనడం పెద్ద జోక్ లాగా ఉంది, ఆయనకు ఎప్పుడూ ఆయన ఎకానమీ పెంచుకోవడం మీదనే ధ్యాస ఉందంటూ సదరు మూసీ బాధితురాలు తీవ్ర స్థాయిలో ఆరోపించింది.

# రాష్ట్ర ప్రజలను అడుగడుగునా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాను నిరసిస్తూ మార్చి 23న బిజెపి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి

## ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయండి

## యువత,నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ పిలుపు

హైదరాబాద్ మార్చ్ 21 కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ప్రజలను మోసం చేస్తూ, అవినీతికి పాల్పడుతూ, హిందూ వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతోందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ విమర్శించారు.శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ప్రజలను మోసం చేస్తూ, అవినీతి మరియు నిర్వీర్యమైన పాలనతో తెలంగాణను సంక్షోభంలోకి నెట్టింది. ప్రజా సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇక ప్రజల ముందే నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు.అందుకే బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సారథ్యంలో అసెంబ్లీ ముట్టడి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యత వహించేలా చేస్తామన్నారు.నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, నిరుపేదలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు తమ సమస్యలతో మార్చి 23న జరిగే అసెంబ్లీ ముట్టడిలో పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ సర్కారును నేరుగా ప్రశ్నించాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలా ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తేనే మార్పు సాధ్యం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా ప్రజల పక్షాన పనిచేసేలా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ఏ విషయంపై మాట్లాడినా 'డబ్బులు లేవు' అనే సమాధానమే వినిపిస్తోంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం, ఇప్పుడు ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను ఈ దుస్థితికి తీసుకువచ్చాయిని దుయ్యబట్టారు. బడ్జెట్‌లోనైనా ప్రజలకు ఉపయోగపడే చర్యలు తీసుకుంటారని ఆశించినా, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తూ, ప్రజల హక్కుల సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ఈ కాంగ్రెస్ ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ నాయకులను ప్రజల ముందే నిలబెట్టి నేరుగా ప్రశ్నిద్దాం. ప్రజా సమస్యలను నిజంగా పరిష్కరిస్తారా? లేక మాటలకే పరిమితమవుతారా? అనే విషయంలో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేద్దాం. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా తప్పించుకునే రాజకీయాలకు ఇక స్థానం లేదని తెలియజేయాలన్నారు.అలా చేయకపోతే, ప్రజలే వారిని ఎక్కడికక్కడ నిలదీసే పరిస్థితిని తీసుకురావాలి. హైదరాబాద్‌లోనే కాదు, తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లినా ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందే అన్న పరిస్థితి తీసుకురావాలన్నారు.ఈ అసెంబ్లీ ముట్టడిలో తెలంగాణలోని నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలి, "ఉద్యోగాలు వస్తాయి" అనే ఆశతో ఎన్నాళ్లుగానో ఎదురుచూసి చివరకు నిరాశ చెందిన ప్రతి నిరుద్యోగి ముందుకు రావాలి. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అందక కాలేజీలకు వెళ్లలేని దుస్థితిలో ఉన్న విద్యార్థులు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి. "ఎప్పటికైనా మాకు ఇల్లు వస్తుంది" అని ఆశపడి ఇప్పటికీ ఇల్లు అందని నిరుపేదలు కూడా తమ గళం వినిపించాలి. వృద్ధాప్యంలో పని చేయలేని పరిస్థితిలో ఉండి, ప్రభుత్వం హామీ ఇచ్చిన పెన్షన్ కోసం ఎదురుచూస్తూ మోసపోయామని భావిస్తున్న వృద్ధులు కూడా తమ ఆవేదనను ప్రజల్లో వినిపించాలి. అలాగే రైతు భరోసా అందక మోసపోయామని భావిస్తున్న ప్రతి రైతు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేసారు.

మార్చి 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేరుగా ప్రశ్నించే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.మనం రోడ్లపైకి రాకపోతే మార్పు సాధ్యం కాదు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలు రోడ్లపైకి వచ్చి, వంటవార్పు చేస్తూ, నిరంతర పోరాటం చేసినందువల్లే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగలిగాం. ఇప్పుడు మళ్లీ అలాంటి పరిస్థితి నెలకొంది.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా బాధ్యత వహించేలా, ప్రజల మాట వినేలా చేయడానికి ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. అందువల్ల ప్రతి ఒక్కరు ఈ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య , బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాషా , బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనంలో లోపాల మీద లోపాలు

## లెక్చరర్లు పిల్లల్లా గుంపులు గుంపులుగా కూర్చుని పేపర్లు మూ ల్యాంకనం

హైదరాబాద్ మార్చ్ 21 ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనంలో లోపాల మీద లోపాలు వెలుగు చూస్తున్నాయి. లెక్చరర్లు పిల్లల్లా గుంపులు గుంపులుగా కూర్చుని పేపర్లు మూ ల్యాంకనం చేస్తున్నారు. ఇంటర్ పరీక్షలు ముగియడం తో జవాబుపత్రాల మూల్యాంకనం కొనసాగుతున్న ది. పలు జిల్లాల్లో మూల్యాంకన క్యాంపులు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపుల్లో సరైన వసతుల్లేవు. కనీసం కూర్చునేందుకు బెంచీలు(డ్యూయల్ డెస్క్) కూడా లేవు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మూల్యాంకన క్యాంపులో లెక్చరర్లు అంతా నేలమీదే కూర్చుని పేపర్లు దిద్దుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కొందరు లెక్చరర్లు కారిడార్, బాల్కనీల్లో గోడల మీద పేపర్లు పెట్టి మూల్యాంకనం చేస్తున్న చిత్రాలు సోషల్‌మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. శుక్రవారం కీలకమైన బాటనీ, జువాలజీ, కామర్స్ పేపర్లు వాల్యుయేషన్ చేయించగా అనేక లోపాలు వెలుగుచూశాయి.జవాబు పత్రాల మూల్యాంకనం గందరగోళంగా సాగుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుతో అధికారులు ఆటలు ఆడుకుంటున్నారన్న వాదనలు



వినిపిస్తున్నాయి. హడావుడిగా వాల్యుయేషన్ చేయిస్తున్నారని, విచ్చలవిడితనానికి పరాకాష్టగా మారిందని అంటున్నారు. ఈ నెల 17 నుంచి అన్ని క్యాంపుల్లో 30 పేపర్లకు బదులు రోజుకు 45 పేపర్లు ఇస్తున్నారని మండిపడుతున్నారు.మూల్యాంకన కేంద్రాల్లో వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని లెక్చరర్లు ఆరోపిస్తున్నారు. ఈ రోజు ఎంత మంది వస్తారు.. ఎన్ని బెంచీలు, కుర్చీలు అవసరమన్న అంశాలు పరిగణనలోకి తీసుకోకుండా ఏర్పాట్లు చేశారని చెప్తున్నారు. వసతులు సరిగ్గా లేకపోతే లెక్చరర్లు పేపర్లను సక్రమంగా మూల్యాంకనం చేయకపోతే దీని ప్రభావం ఫలితాల మీద పడుతుంది. పకడ్బందీగా పేపర్ల మూల్యాంకనం అంటే ఇదేనా..? అని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. విద్యార్థులు ఫెయిలైతే.. బాధ్యులెవరు అని నిలదీస్తున్నాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం గర్హనీయమని మండిపడుతున్నాయి. అధికారులు చొరవ తీసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# చిన్న పిల్లల ఆటల్లాగా ఉందా..? రేవంత్ రెడ్డికి... చిన్నప్పటినుండి సరైన గురువు లేదేమో.. మూసీ బాధితురాలు




హైదరాబాద్ మార్చ్ 21;కాంగ్రెస్ సర్కారు మూసీ సుందరీకరణ పేరుతో చేస్తున్న దౌర్జన్యంపై మూసీ బాధితుల నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. తాము ఎంతో కష్టపడి కట్టుకున్న ఇంటిని తొలిగిస్తామంటే ఊరుకునే లేదని స్పష్టం ఛ్ట?స్తున్నారు. పిల్లలకు ఏం చెప్పాలో అర్థం కావడం లేదంటూ ఓ తల్లి కన్నీరు మున్నీరైంది.మూసీ బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ.. అమ్మా రేపు మన ఇల్లు కూలగొడుతున్నారట కదా.. ఏంటీ మన పరిస్థితి అని అడుగుతుంటే.. ఏం చెప్పాలో అర్థం కావట్లేదు. నేను ఒకరికి ధైర్యం చెప్పాల్సింది పోయి.. నేను ధైర్యం కోల్పోతున్నాను. నాలాంటి పరిస్థితి ఎదుర్కోకండి. తల్లి తర్వాత ఇంకో తల్లిని తీసుకొస్తాను.. నష్టపరిహారం ఇస్తాను అంటే ఒప్పుకుంటారా..? ఈ తల్లి వద్దు నీకు వేరే తల్లిని తీసుకొస్తానంటే ఒప్పుకుంటారా..? కాదు కదా.. ఇది మా ఇల్లు.. కష్టపడి కట్టుకున్న ఇల్లు. డ్రీమ్ హౌస్ అని అంటం. దయచేసి మా కలను చెదర్చకండి.. మాకో విలువ ఉంది.. మమ్మల్ని గుర్తించండి.. ప్రతీ ఒక్కిరికి చెప్పేదేంటంటే మమ్మల్ని కూడా ఇక్కడ ఉండనీయండి. ఎలాంటి నష్ట పరిహారం మాకొద్దు. ఇచ్చినా ఏవిధంగా ఇస్తరు..ఝ మా ఇంటిలో మేం ప్రశాంతంగా ఉండానుకుంటున్నాం.. మా జీవితాలతో గేమ్స్ ఆడకండి.. మీకు గేమ్స్ ఇష్టమోమో వేరే విధంగా ఆడుకోండి. దయ చేసి మా జీవితాలు కాపాడండి అంటూఓ మహిళ కన్నీరుమున్నీరైంది.రేవంత్ రెడ్డికి చిన్నప్పటినుండి సరైన గురువు లేదేమో అందుకే ఇలా చేస్తున్నాడు, మా దగ్గరికి రండి మా పిల్లలు చదువు చెప్తారని మండిపడ్డది. ఇలాంటి పనులు చేస్తే మా వాల్యూ కాదు రేవంత్ రెడ్డి వాల్యూ జీరో అవుతుంది. మీ తల్లిని తీసుకెళ్లి ఇంకొక తల్లిని ఇస్తామంటే ఊరుకుంటారా? మా ఇల్లు కూడా మాకు తల్లితో సమానమే.. దయచేసి మా జీవితాలతో ఆడుకోకండి ఇదేమన్న చాక్లెట్ ఆ లేక బిస్కెట్ ఆ అడగగానే ఇవ్వడానికి..కష్టపడి కట్టుకున్న ఇల్లు అని హెచ్చరించింది.ఒకరు వచ్చి హైదరాబాద్ సింగపూర్ చేస్తా అంటారు.. ఇంకొకరు మీ ఇల్లు కూలగొట్టి సుందరీకరణ చేస్తా అంటారు.. చిన్న పిల్లల ఆటల్లాగా ఉందా? రేవంత్ రెడ్డి తెలంగాణ ఎకానమీ పెంచుతా అనడం పెద్ద జోక్ లాగా ఉంది, ఆయనకు ఎప్పుడూ ఆయన ఎకానమీ పెంచుకోవడం మీదనే ధ్యాస ఉందంటూ సదరు మూసీ బాధితురాలు తీవ్ర స్థాయిలో ఆరోపించింది.

# తమిళనాడులో మరో కొత్త రాజకీయ కూటమి ఏర్పాటు

## పీఎంకే రామదాస్ తో చేతులు కలిపిన శశికళ

## 234 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టాలని నిర్ణయం

చెన్నై మార్చ్ 21 ( );: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తమిళనాడులో మరో కొత్త రాజకీయ కూటమి ఏర్పాటైంది. పట్టాలి మక్కల్ కచ్చి (పీఎంకే) వ్యవస్థాపకుడైన రామదాస్, దివంగత మాజీ సీఎం జయలలిత సన్నిహితురాలైన శశికళ దీని కోసం చేతులు కలిపారు. మొత్తం 234 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టాలని ఈ కూటమి యోచిస్తున్నది. విల్లుపురం జిల్లా తైలపురంలోని రామదాస్ నివాసానికి శశికళ వెళ్లారు. కొత్త రాజకీయ కూటమి ఏర్పాటు గురించి సుమారు రెండు గంటల పాటు ఆయనతో చర్చించారు.కాగా, శశికళ సొంతంగా ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కజగం (ఏఐపీటీఎంఎంకే)తో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేసేందుకు తాము ఒప్పందం కుదుర్చుకున్నట్లు రామదాస్ తెలిపారు. 'ఈ పొత్తు ఇప్పటికే తమిళనాడులో బలమైన ప్రభావాన్ని చూపింది. పలువురు ప్రత్యర్థులను కలవరపరిచింది. మరిన్ని పార్టీలు మాతో చేరుతాయని భావిస్తున్నాం' అని మీడియాతో అన్నారు. మొత్తం 234 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టాలని తమ



కూటమి యోచిస్తున్నదని వెల్లడించారు.మరోవైపు పీఎంకే వ్యవస్థాపకుడైన రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి రామదాస్ మధ్య పార్టీపై నియంత్రణ అంశంలో విభేదాలున్నాయి. అలాగే అన్నాడీఎంకేలో తన ప్రభావాన్ని తిరిగి పొందడానికి శశికళ పోరాడుతున్నారు. పార్టీని ఏకం చేయడంలో విఫలమైన తర్వాత తన సొంత పార్టీ ఏఐపీటీఎంఎంకేను ఆమె ఏర్పాటు చేశారు.అయితే తమ మాతృ పార్టీల్లో అంతర్గత సవాళ్లను ఎందుర్కొంటున్న రామదాస్, శశికళ రాజకీయ ప్రాబల్యం పునరుద్ధరణ, తమ క్యాడర్‌ను పటిష్టం చేసుకోవడానికి ఈ పొత్తును ఒక మార్గంగా భావిస్తున్నారు. దీంతో వీరిద్దరూ కలిసి కొత్త రాజకీయ కూటమిని ఏర్పాటు చేశారు. కాగా, తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరుగనున్నది.ఖ

# కోహెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గా కరివేద చంద్రా రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బందెల సుజాత

కోహెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గా ధర్మసాగర్ పల్లి గ్రామ సర్పంచ్ కరివేద చంద్రా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోహెడ మండలం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు సమావేశమై మండల సర్పంచుల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడు గా కరివేద చంద్రా రెడ్డి. ధర్మసాగర్ పల్లి గ్రామ సర్పంచ్.ఉపాధ్యక్షుడు గాబానోతు లింగం నాయక్ బస్వాపూర్ గ్రామ సర్పంచ్,బండారి లక్ష్మీ బాలరాజు కూరెళ్ళ సర్పంచ్,ప్రధాన కార్యదర్శి పోలు శ్రీనివాస్ శ్రీరాములపల్లి సర్పంచ్,కార్యదర్శి అట్ల శ్రీనివాస్ సముద్రాల సర్పంచ్,గౌరవ అధ్యక్షులు బందేల సుజాత-బాలకిషన్ కోహెడ సర్పంచ్,మండల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులు.నూతనంగా ఎన్నికైన మండల ఫోరం ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినీ నిర్మల జయరాజు, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, డైరెక్టర్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రతి గ్రామాభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని కోరారు.

# చిత్తూరు జిల్లా అంతటా "పల్లెనిద్ర" కార్యక్రమం చేపట్టిన జిల్లా పోలీసులు.

## సమాజంలో ఉన్న అన్ని అంశాలపై పల్లె పల్లెకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు.

చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు, జిల్లా అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ నేతృత్వంలో జిల్లా అంతటా పోలీసులు గ్రామాల నందు "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.గ్రామీణ ప్రాంత ప్రజల భద్రత, అవగాహన, పోలీసు?ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు.పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా పోలీసులు ప్రజలకు "ధైర్య?స్పర్శ" కార్యక్రమం గురించి వివరిస్తూ పోలీసులే కాకుండా మీ ప్రాంతంలో అలాంటి ప్రదేశాలు ఉన్నట్టు గుర్తించిన పోలీసులకు తెలియజేయవచ్చునని తెలిపారు. మహిళలు మరియు చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాల నివారణ, బాధితులు ఎదుర్కొనే పరిస్థితులు, ఫిర్యాదు చేసే విధానం, అలాగే తక్షణ సహాయం పొందే మార్గాలపై వివరించారు. సైబర్ క్రైమ్స్ విషయంలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు, మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబ పరమైన నష్టాలను వివరిస్తూ యువత మత్తుకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై స్పష్టతనిస్తూ, చట్టబద్ధమైన వయస్సు అనంతరమే వివాహం జరగాలని ప్రజలకు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, ఆధారాల సేకరణలో కలిగే ప్రయోజనాలను వివరించారు. పోలీసు?ప్రజల మధ్య నమ్మకం, సహకారం పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే నేరరహిత సమాజం సాధ్యమవుతుందని తెలియపరిచారు.ప్రజల భాగస్వామ్యం, పోలీసుల నిరంతర కృషి ద్వారా గ్రామాలను మరింత సురక్షితంగా, శాంతియుతంగా మార్చడమే "పల్లెనిద్ర" కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని పోలీసులు స్పష్టం చేశారు.

# ఎమర్జెన్సీ బైక్ అంబులెన్స్ కు నీడ కరువు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 21**ఏటూరు నాగారం ఐటీడీఏ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ఎమర్జెన్సీ బైక్ అంబులెన్స్అత్యవసర సేవలకు రవాణా మార్గం లేని చోటకు కూడా వెళ్లే సులభమైన చికిత్స కోసం 108 టూవీలర్ను విధులలోకి తీసుకున్నారు దీనితో పాటు ఒక పైలెట్ ప్రథమ చికిత్స కు కావలసిన కిట్టు అందుబాటులో ఉంటుంది రవాణా మార్గాలలో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి తదుపరి దగ్గరలో ఉన్న ఆస్పత్రికి చేర్పించే బాధ్యత వీరిది ఇలాంటివి మేడారం మహా జాతరలో ఎంతోమంది ప్రాణాలు కాపాడిన ఎమర్జెన్సీ బైక్ అంబులెన్స్ లు ఈరోజు ఎండకు ఎండి వానకు తడిసి తుప్పు పట్టి పోతున్నాయి ఇలాంటి వాటికి నీడ లేకుండా ఉన్న ఎమర్జెన్సీ బైక్ అంబులెన్స్ పరిస్థితి ఐటిడిఏ అధికారులు తక్షణం చర్యలు తీసుకొని వీటికి షెడ్ ఏర్పాటుచేసి ఆపదలో ఉన్నవారికి రక్షణ కు ఉపయోగపడే విధంగా సహాయ పడగలరని కోరుతున్నారు

## రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం మధ్యాహ్న భోజనం పథకం పై స్పందించిన ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 21**ఇంటర్మీడియట్ వరకు అల్పాహరం, మధ్యాహ్న భోజనం అందించాలనే లక్ష్యం చాలా మంచిది,

గతంలో పదినెలలు అందించిన అల్పాహరం బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదు వాటి మాటేమిటి,

అల్పాహారం, మరియు మధ్యాహ్న భోజనం,, వంట కార్మికుల తోనా, ప్రైవేట్ సంస్థ అయిన అక్షయ పాత్రతోనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి,

AITUC ప్రభుత్వం పథకాలు ప్రవేశ పెట్టేవరకూ బాగానే ఉంటుంది కానీ అందులో పనిచేసే వంట కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించరు, కేవలం రూ,, 3000/- లుగా ఉన్న వేతనాలు పెంచే పని చెయ్యరు, మెనూ చార్జీలు మార్కెట్ ధరలకు ప్రభుత్వం ఇస్తున్న ధరలకు ఏమాత్రం సరిపోవడం లేదు, మరి నాన్యమైన భోజనాలు అందించాలని ఒత్తిడి చేస్తే ఎలా అనే ఆలోచన లేకపోతే ఎలా, కనుక ప్రభుత్వం ఏదైనా పథకం ప్రవేశ పెట్టేటప్పుడు అందులో పనిచేసే కార్మికుల శ్రేయస్సు కూడా పరిగణలోకి తీసుకోవాలని,. అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం ద్రుష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోపోగా మరో పథకానికి నాంది పలికితే పలితం ఉండదు అని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శ, జంపాల రవీందర్ గారు, ప్రకరణ ధ్వారా ప్రభుత్వానికి తెలిపారు

## ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి – గిరివాణి కార్యక్రమం. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 21**ఈ నెల 23వ తేదీన సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 23వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 21 శ్రీ(ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** రాష్ట్రంలోని ముస్లిం సోదర, సోదరీ, మణులందరికీ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు, దాతృత్వం, సహనం, సోదర భావానికి, రంజాన్ మాసం ప్రతీకాని, మంత్రి పేర్కొన్నారు, గంగా, జమునా, తెహజీబ్ సంస్కృతికి, నిలయమైన తెలంగాణలో, ఈ పండుగ ప్రజలందరి మధ్య, ్రేమ వా నం రా గా ల నం , మతసామరస్యాన్ని, మరింత పెంపొందించాలని, ఆయన ఆకాంక్షించారు, అల్లా దీవెనలతో, ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో సుఖశాంతులతో వర్ధిల్లాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దుసుకోవాలని, ఆయన ప్రార్థించారు......

# కన్నాయిగూడెం మండలంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించిన ముస్లిం సోదరులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 21** ఈరోజు కన్నాయి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా గారి ఆతిథ్యాన్ని స్వీకరించి వారి స్వగృహానికి వెళ్లి “”రంజాన్”” వేడుకలలో పాల్గొని వారికి వారి కుటుంబానికి అలాగే కన్నాయి గూడెం మండల ముస్లిం సోదర సోదరి మనులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసిన.... కన్నాయి గూడెం మండల కాంగ్రేస్ నాయకులు కన్నాయి గూడెం మండల వివిధ గ్రామాల సర్పంచ్ లు వివిధ హోదాల కాంగ్రేస్ నాయకులు ముప్పనపల్లి గ్రామస్థులు కన్నాయిగూడెం మండల పత్రిక విలేకలు ప్రింట్ మీడియా మరియు తదితరులు పాల్గొన్నారు....

## టేక్మాల్ లో గల పదో వార్డులో నీటి సమస్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన సర్పంచి తిమ్మిగారి సుధాకర్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 21 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** టేక్మాల్ గ్రామపంచాయతీలో గల 10 వ,, వార్డులో తీవ్ర నీటి సమస్య ఉందని, అక్కడి వార్డ్ మెంబర్ లావణ్య, బాలకృష్ణ, గ్రామ సర్పంచి దృష్టికి, తీసుకురావడంతో, టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి, తిమ్మిగారి సుధాకర్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు, శ్రీ దామోదర్ రాజనర్సింహ, దృష్టికి తీసుకోవడంతో, వెంటనే మంత్రి స్పందించి, అక్కడ నీటి సమస్య ఉంటే వెంటనే బోర్ వేయండి అని చెప్పడంతో, ఈరోజు శనివారం బోరు వేయడం జరుగుతుంది, ఆ



కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, గ్రామ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్ కు, మన ప్రియతమ మంత్రివర్యులు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, సీనియర్ నాయకులు, సుబేదార్ మాన్ కిషన్, డిసిసి జిల్లా సెక్రెటరీ, అసలీ విద్యాసాగర్, ఉప సర్పంచ్ మేకలకాడ శంకరయ్య, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, టౌన్ అధ్యక్షులు భక్తుల కిషోర్, వార్డు మెంబర్ నాగులపల్లి సదాశివ గౌడ్, సోలాపూర్ రాజు, కుమ్మరి ధనుంజయ, కాలనీవాసులు, భాజా సత్తయ్య, భోగం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు....

# రాష్ట్ర ప్రజలను అడుగడుగునా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రభుత్వ ప్రజా వ్యరిరేక విదానాను నిరసిస్తూ మార్చి 23న బిజెపి ఆద్వర్యం లో అసెంబ్లీ ముట్టడి**

**ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయండి**

**లియువత,నిరుద్యోగులు, మహిళలు, వృద్దులకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ పిలుపు**



హైదరాబాద్ మార్చ్ 21 ;కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ప్రజలను మోసం చేస్తూ, అవినీతికి పాల్పడుతూ, హిందూ వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతోందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ విమర్శించారు.శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ప్రజలను మోసం చేస్తూ, అవినీతి మరియు నిర్వీర్యమైన పాలనతో తెలంగాణను సంక్షోభంలోకి నెట్టింది. ప్రజా సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇక ప్రజల ముందే నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు.అందుకే బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సారథ్యంలో అసెంబ్లీ ముట్టడి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యత వహించేలా చేస్తామన్నారు.నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, నిరుపేదలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు తమ సమస్యలతో మార్చి 23న జరిగే అసెంబ్లీ ముట్టడిలో పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ సర్కారును నేరుగా ప్రశ్నించాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలా ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తేనే మార్పు సాధ్యం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా ప్రజల పక్షాన పనిచేసేలా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ఏ విషయంపై మాట్లాడినా ‘డబ్బులు లేవు’ అనే సమాధానమే వినిపిస్తోంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం, ఇప్పుడు ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను ఈ దుస్థితికి తీసుకువచ్చాయిని దుయ్యబట్టారు. బడ్జెట్‌లోనైనా ప్రజలకు ఉపయోగపడే చర్యలు తీసుకుంటారని ఆశించినా, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తూ, ప్రజల హక్కుల సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ఈ కాంగ్రెస్ ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ నాయకులను ప్రజల ముందే నిలబెట్టి నేరుగా ప్రశ్నిద్దాం. ప్రజా సమస్యలను నిజంగా పరిష్కరిస్తారా? లేక మాటలకే పరిమితమవుతారా? అనే విషయంలో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేద్దాం. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా తప్పించుకునే రాజకీయాలకు ఇక స్థానం లేదని తెలియజేయాలన్నారు.అలా చేయకపోతే, ప్రజలే వారిని ఎక్కడికక్కడ నిలదీసే పరిస్థితిని తీసుకురావాలి. హైదరాబాద్‌లోనే కాదు, తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లినా ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందే అన్న పరిస్థితి తీసుకురావాలన్నారు.ఈ అసెంబ్లీ ముట్టడిలో తెలంగాణలోని నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలి, “ఉద్యోగాలు వస్తాయి” అనే ఆశతో ఎన్నాళ్లుగానో ఎదురుచూసి చివరకు నిరాశ చెందిన ప్రతి నిరుద్యోగి ముందుకు రావాలి. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అందక కాలేజీలకు వెళ్లలేని దుస్థితిలో ఉన్న విద్యార్థులు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి. “ఎప్పటికైనా మాకు ఇల్లు వస్తుంది” అని ఆశపడి ఇప్పటికీ ఇల్లు అందని నిరుపేదలు కూడా తమ గళం వినిపించాలి. వృద్ధాప్యంలో పని చేయలేని పరిస్థితిలో ఉండి, ప్రభుత్వం హామీ ఇచ్చిన పెన్షన్ కోసం ఎదురుచూస్తూ మోసపోయామని భావిస్తున్న వృద్ధులు కూడా తమ ఆవేదనను ప్రజల్లో వినిపించాలి. అలాగే రైతు భరోసా అందక మోసపోయామని భావిస్తున్న ప్రతి రైతు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేసారు.మార్చి 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేరుగా ప్రశ్నించే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.మనం రోడ్లపైకి రాకపోతే మార్పు సాధ్యం కాదు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలు రోడ్లపైకి వచ్చి, వంటవార్పు చేస్తూ, నిరంతర పోరాటం చేసినందువల్లే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగలిగాం. ఇప్పుడు మళ్లీ అలాంటి పరిస్థితి నెలకొంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా బాధ్యత వహించేలా, ప్రజల మాట వినేలా చేయడానికి ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. అందువల్ల ప్రతి ఒక్కరు ఈ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య , బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాషా , బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి ద్వారా కృషి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద







ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 21 : రాష్ట్రంలోని మండల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఒక్కొక్క కుట్టు మిషన్ 12 వేల రూపాయల విలువతో 360 మంది మైనారిటీ మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులకు తగు శిక్షణ ఇప్పించి తదనంతరం పని కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, ఇందిరా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఇతర అనేక వ్యాపారాలలో భాగస్వామ్యం కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని,ఉచిత బస్సు ప్రయాణం,గృహజ్యోతి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో సి సి రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అంగరాజుపల్లిలో 6 లక్షల రూపాయల వ్యయంతో సి సి రహదారుల నిర్మాణం, కుమ్మరికుంటలో 1 కోటి 87 లక్షల రూపాయలతో పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 40 కోట్ల రూపాయలు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద పనులు చేపట్టి, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 60 కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నీటి సమస్య పరిష్కారం దిశగా 45 కోట్ల రూపాయల ప్రాజెక్టు మంజూరు చేసి భవిష్యత్తులో 15 సంవత్సరాల వరకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నామని, పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి చర్యలలో భాగంగా డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులను వినియోగించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తూ అవసరమైన తర్ఫీదు అందిస్తుందని తెలిపారు. కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులకు మున్సిపల్ పరిధిలో తగు శిక్షణ అందించి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అమృత్ పథకంలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని గర్రె కాలనీ,మార్కెట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంతాలలో 3 నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ట్యాంకుల ద్వారా ఇంటింటికి సుద్ధమైన త్రాగునీటిని అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. మండలంలోని చెరువులు,కుంటలు ఇతర నీటి వనరులను అభివృద్ధి చేసి శుద్ధం చేసిన నీటిని కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యత గా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.అంతకు ముందు మందమర్రి మండల కేంద్రంలోని విద్యానగర్, సి ఈ ఆర్ క్లబ్ సమీపంలోని ఈద్గాలలో ముస్లిం సోదరులతో కలిసి రాష్ట్ర మంత్రి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. మానవత్వం, ప్రేమతో ఉన్నప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని, మందమర్రిలో 50 లక్షల రూపాయల వ్యయంతో షాది ఖానా, ఈద్గా కు ప్రహరీ గోడ ఏర్పాటు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, సింగరేణి సంస్థతో మాట్లాడి ఈద్గా వద్ద కమాన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సీనియర్ ముస్లిం సోదరుల నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ శాంతికి ప్రతీక అని, పవిత్ర పండుగ అందరి జీవితాలలో సంతోషం నింపాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎన్నిక అయిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముద్దసాని వేణు కు ఘన సన్మానం



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ ఇన్చార్జి మార్చి 21 : మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ నివాసంలో నూతన ఎన్నిక అయిన సందర్భంగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గా ముద్దసాని వేణు ను సన్మానం చేసిన మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కోర్విచెల్మ గ్రామ నాయకులు మాఊరికి ఉప అధ్యక్షుడులుగా పదవి వచ్చినశీదుకు అందరు సంతోషం పడ్డారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు లకు ప్రత్యక ధన్యవాదములు అందజేశారు.ఈ కార్యక్రమం మండల నాయకులు,గ్రామ నాయకులకు,కార్యకర్తలకు యువనాయకులకుల తోపాటు పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఈద్గా వద్ద మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రార్థనలు

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 21 : రంజాన్ పండుగ ను పురస్కరించుకొని మందమర్రిలోని విద్యానగర్,సీఈఆర్ క్లబ్ సమీపంలోనీ ఈద్గా ల వద్ద ముస్లిం సోదరులతో కలసి శనివారం ప్రార్థనల్లో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ...రంజాన్ పండుగ శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీక ఈ పండుగ అందరి జీవితాల్లో ఆనందం ఐశ్వర్యంపాలని

ప్రేమ, అనురాగాలు,మానవత్వం తో ప్రజలందరూ ఉన్నప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. మందమర్రి లో 50 లక్షలతో షాదిఖానా,ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసేందుకు పనులను త్వరలోనే ప్రారంభిస్తానని తెలిపారు.

సింగరేణి సంస్థ తో మాట్లాడి ఈద్గా వద్ద కమాన్ ఏర్పాటు కు కృషి కృషి చేస్తానని తెలిపారు.




## జాబ్ క్యాలెండర్ కాదు - మాయ క్యాలెండర్:-

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్

కడప రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినది జాబ్ క్యాలెండర్ కాదని యువతను మోసగించే మాయ క్యాలెండర్ అని ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ......... యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రతి జనవరి కి జాబ్ క్యాలెండర్ ప్రకటించి లక్షల ఉద్యోగాలు యువతకు ఇస్తామని నమ్మబలికి రెండు సంవత్సరాలుగా మోసం చేశారని అన్నారు. రాష్ట్ర యువతను ఊరించి ఊరించి ఉగాది పండుగకు పదివేల ఉద్యోగాలు మాత్రమే భర్తి చేస్తామని అది కూడా సంవత్సర కాలం అంతా చేయడం అంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నిరుద్యోగ భృతి వంటి కీలక అంశాలను విస్మరించడం వల్ల యువతలో ప్రభుత్వంపై నమ్మకం సడలిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ భృతి అమలు చేస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఈ అంశంపై స్పష్టమైన వైఖరీ అవలించకపోవడం, తీరా 10,000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేస్తామని ఒక మాయ క్యాలెండర్ ప్రభుత్వం విడుదల చేయడంతో యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు మెగా జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చూస్తుంటే వారి ఆశలను నీరుగారిచే విధంగా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఉన్నదని అన్నారు. రాష్ట్ర యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఎన్నో ఆకాంక్షలతో ఎదురుచూస్తున్న యువతకు నిరాశే మిగిలిందన్నారు.ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు యువత సిద్దంమని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని, ఇక రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పేందు నిరుద్యోగ యువత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇది ముమ్మాటికి భావితరాలను వెనెక్కి నెట్టుతున్న ప్రభుత్వమని స్పష్టం చేశారు.

## శనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా తిలతైల అభిషేక పూజలు...




శ్రీ పరాభవ సంవత్సరం చైత్ర మాసం శుక్ల పక్షం తదియ శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా పాలెం వెంకన్న దేవాలయంలో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు...

## సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్న 20 మంది దంపతులు..




బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అలెర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీపరాభవ నామ సంవత్సరం చైత్రమాసం శుక్ల తదియ శనివారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 20 మంది కుటుంబాలు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలలో భక్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. సూక్ష్మంలో మోక్షమార్గము పొందుటకు అతి తక్కువ ఖర్చులో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించవచ్చునని భక్తులకు తెలిపారు. కోరిన భక్తులకు ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. శ్రీబాలాజీ అన్నదాన సత్రంవారి ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ చేసినట్లు డాక్టర్ పి.గోపాల్,శేఖర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు జయంత్ కుమార్,శుక్లా, ఆలయ సిబ్బంది బాబయ్య, శివకుమార్,భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం రాష్ట్రపతి నాటిన మొక్క వద్ద నరేష్




హైదరాబాద్ : ఢిల్లీలో ఉన్న వాయు కాలుష్యం, రాజస్థాన్ లో నీటి కొరత సమస్యలతో అక్కడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన తెలుగు రాష్ట్రాల్లో తక్కువ కాలుష్యం, ఎక్కువ నీటి వనరులతో జీవిస్తున్నామని పర్యావరణ పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు జి నరేష్ అన్నారు. ఈ మేరకు శనివారం ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అడవులు, మొక్కలు లేని జీవితం మనం ఊహించుకోలేమని, ఐక్యరాజ్యసమితి తెలిపిన లెక్కల ప్రకారం ఈ సంవత్సరం థీమ్ అడవులు ఆర్థిక వ్యవస్థలు అంటే అడవులు కేవలం పర్యావరణం మాత్రమే కాదు, మన ఆర్థిక వ్యవస్థకు ఇంజన్ లాంటివని ఆయన తెలిపారు.

# రాష్ట్ర వార్షిక బడ్జెట్లోబ్రహ్మణులకు ప్రభుత్వం తీరని అన్యాయం

## బ్రహ్మణ పరిషత్ కు తక్షణమే ఐదువేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలి

## గోబల్ బ్రహ్మణ్ను వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్

హైదరాబాద్ మార్చ్ 21 : రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్లోబహ్మణులకు ప్రభుత్వంతీరని అన్యాయం చేసిందని గోబల్ బ్రహ్మణ్ను వెల్ఫేర్ అసోసియేషన్ గిరిప్రసాద్ శర్మ, రుద్రవీణ బాలసుబ్రహ్మణ్యం ఆరోపించారు. శనివారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మణ పరిషత్ కు తక్షణమే ఐదువేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని, గతంలో ఉన్న బకాయిలను వెంటనే లబ్ధిదారుల ఖాతాలోకి జమా చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బ్రహ్మణ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసినప్పటికీ ఒక ఐఏఎస్ ను నియమించలేదని వెంటనే ఐఏఎస్ అధికారిణి నియమించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అధికారిగా కొనసాగిన శైలజ రామయ్య తమ కార్పొరేషన్ సంబందించిన ఒక ప్రకటనను ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏర్పాటు చేసిన ఏ ఒక్క పథకంకు సైతం నిధులు ఇవ్వలేదని వారు మండిపడ్డారు బ్రహ్మణ సామాజిక వర్గంకు చెందిన మంత్రి ఉన్నప్పటికీ ఆయన పూజలు, పునస్కారాలు, సన్మాలు చేసుకోవడానికే పనికి వస్తున్నారనే తప్ప బ్రహ్మణులకు



చేసింది ఏమిలేదని ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల బ్రహ్మణ కుటుంబాలు ఉన్నాయని పూజలు, పంచాగలతోనే కాలం వెల్లదీస్తు, ఇతర వర్గాలతో పోటీ పడాలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేసి బ్రహ్మణులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు బ్రహ్మణ కార్పొరేషన్ పేరు ప్రభుత్వానికి నచ్చకపోతే సోనియాగాంధీ బ్రహ్మణ కార్పొరేషన్ పెట్టుకున్న తమకు అభ్యంతరం లేదన్నారు. తమకు ప్రభుత్వంపై తమకు ఏలాంటి ద్వేషం లేదని తమను కాగితాలకే పరిమితంచేయకుండా చూడాలన్నారు. లేని యెడల బ్రహ్మణుల శాపాలకు గురికాకతప్పదని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో అసోసియేష్ ప్రతినిధులు పురుషోత్తంరావు, కోటేశ్వరరావు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు వారాల్లో రబీ సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు

## రాష్ట్ర వ్యాప్తంగా అదనపు గోదాములను వెంటనే గుర్తించి సిద్ధం చేయయండి

## జిల్లా కలెక్టర్లను ఆదేశించిన పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఎం.స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్ మార్చ్ 21రానున్న రెండు వారాల్లో రబీ సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఎం.స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. ఈ సీజన్లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ముమ్మర ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు



తెలిపారు. పౌరసరఫరాల భవన్లో రాష్ట్ర రైస్ మిల్లర్లతో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిల్లర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించనున్న మరిన్ని కనుగొనండి విద్యా రుణ సేవలు ప్రాంతీయ వంటకాల రెసిపీ పుస్తకాలు తెలంగాణ సంస్కృతిపై డాక్యుమెంటరీలు నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అదనపు గోదాములను వెంటనే గుర్తించి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రవాణా ఏర్పాటు, రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ధాన్యం అన్లోడ్ చేయడంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా, అన్ని కొనుగోలు కేంద్రాల్లో తగినంత మంది హమాలీలను (కార్మికులను) ఏర్పాటు చేయాలని అధికారులు, మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రభుత్వంతో కలిసి సమన్వయంతో పని చేస్తామని రైస్ మిల్లర్లు అంగీకరించారు.

# హర్మూజ్ జలసంధిని తెరవండి.. ఇరాన్కు 22 దేశాల విజ్ఞప్తి..




న్యూ ఢిల్లీ మార్చ్ 21 గత కొన్ని రోజులుగా ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య భీకర యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో ఇప్పటికే వేలాది మంది ప్రాణాలు కోల్పోగా.. ఎన్నో కోట్ల విలువైన ఆస్తిలు ధ్వంసమయ్యాయి. ఇంత జరిగిన ఈ యుద్ధ వాతావరణం చల్లారే పరిస్థితి కనిపించడం లేదు. ఈ యుద్ధం కారణంగా ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసేసింది. దీంతో ఇంధన లోటుతో పలు దేశాలు ఇబ్బందులు ఎదురుకుంటున్నాయి. తాజాగా హర్మూజ్ జలసంధిని తెరవాలని పలు దేశాలు ఇరాన్ను కోరాయి. దాడులను ఆపాలని కూడా ఇరాన్ను 22 సంయుక్త ప్రకటన చేశాయి. చమురు క్షేత్రాలు, వాణిజ్య నౌకలపై దాడులను పలు దేశాలు ఖండించాయి. యుఎఇ, బహ్రెయిన్, యుకె, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా సహా పలు దేశాలు ఈ దాడులను ఆపాలని విజ్ఞప్తి చేశాయి. ఇరాన్ చర్యల వల్ల అన్ని దేశాల ప్రజలపై దుష్ప్రభావం పడుతోందని ప్రకటించాయి.

# ప్రాధాన్యం లేనప్పుడు పార్టీలో ఉండటం ఎందుకు: జీవన్ రెడ్డి

## జీవన్ రెడ్డి ఇంటికి వెళ్లి బుజ్జగించిన మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్



హైదరాబాద్ మార్చ్ 21 : కాంగ్రెస్ పై అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బిఆర్ఎస్ లోకి జీవన్ రెడ్డి వెళ్తారంటూ ప్రచారం చేశారు. జీవన్ రెడ్డి ఇంటికి మంత్రి శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ వచ్చారు. జీవన్ రెడ్డిని శ్రీధర్ బాబు బుజ్జగించారు. జీవన్ రెడ్డితో గంటకు పైగా మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్ రెడ్డిని కలవడానికి వచ్చామని, జీవన్ రెడ్డితో అనేక అంశాల గురించి చర్చించామని తెలిపారు. జీవన్ రెడ్డి పద్దతిగల నాయకుడిగా 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని కొనియాడారు. పార్టీ కార్యకర్తలు, నాయుకుల మనోభావాలను తెలియజేశారు. జీవన్ రెడ్డి ఆవేదనను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రులతో సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పార్టీ మార్పుపై పట్టు వీడలేదని, ప్రాధాన్యం లేనప్పుడు పార్టీలో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. మంత్రులు పార్టీలో కొనసాగాలని కోరారు. మీకో దండం అంటూ మంత్రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవన్ రెడ్డి ససేమిరా అని..తన నిర్ణయం లో మార్పులేదని, పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని జీవన్ రెడ్డి అన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com